ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శుక్రవారం 24, జూలై 2026 | 16 పేజీలు

సింగరేణి రోడ్లపై ఇసుక లారీల స్వైర విహారం

అక్రమ సంపాదన కోసం అడ్డదారులు

ఆ అధికారి దోపిడి అక్షరాల ఒక్కో లారీ కి రూ 600

మణుగూరు ఏటూరునాగారం ప్రధాన రహదారి నుంచి మణుగూరు ఓసి దారి ఎవరిది?

సామాన్యులకు దారి లేకుండా పార్కింగ్ యార్డ్ గా మారిన సింగరేణి రోడ్డు



2వ పేజీలో...

## టిజిఎండిసి కొత్త రాజ్యాంగం

మణుగూరు, ప్రభాతవార్త

టిజిఎండిసి తన ఇసుక అక్రమ రవాణా సజావుగా సాగేందుకు నయా రాజ్యాంగం రాసుకుంది. సదరు శాఖకు అన్నీ తానే అయి భద్రాద్రి జిల్లాలో డిప్యుటేషన్ పై విధులు నిర్వహిస్తున్న ఓ ఉన్నతాధికారి దాష్టీకనికి గోదావరి తీరంలోని సామాన్య జనజీవనాన్ని



# సింగరేణి తెలంగాణకు.. ఆత్మలాంటిది

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

సింగరేణితో తెలంగాణ ప్రజలది అపూర్వ బంధం

ప్రైవేటు పోటీని తట్టుకునేలా ఉత్పత్తి వ్యయం తగ్గించాలి

సత్తుపల్లి ఓసి నీ పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి

సత్తుపల్లి జూలై 23 ప్రభాతవార్త

తెలంగాణ వ్యాప్తంగా ఉన్న గనులు సింగరేణికే తలమానికంగా ఉన్నాయనిపోటీ ప్రపంచంలో సింగరేణి క్యాలరీస్ సంస్థను సమర్థవంతంగానిర్వహిస్తూ, వ్యాపార విస్తరణ ద్వారా భవిష్యత్ తరాలకు సురక్షితంగా అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సింగరేణి తెలంగాణకు ఆత్మలాంటి దని,కార్మికులు ప్రజలతో 130 ఏళ్ల చరిత్రకలిగిన సింగరేణితో అపూర్వ అనుబంధం ఉందని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ ప్రభుత్వ రంగ సంస్థను కాపాడుకోవడమే కాకుండా, రాబోయే తరాలకు లాభదాయకంగా



2వ పేజీలో...



# కూలిన పిల్లర్ ముక్కని.. ఏం చేశారు?

## దాంతోనే సూపర్‌పాసెజ్ నిలబెట్టారా

"బాటిల్‌నెక్" నిర్ణయం తీసుకున్నదెవరు

ఇదే నిజమైతే ఇంతకన్నా దగా మరొకటి ఉంటుందా

రూ.24వేల కోట్ల మెగా ప్రాజెక్ట్ పనుల్లో ఇంత తెంపరితనమా

సీతారామాలిఫ్ట్ లో బయటపడుతన్న దారుణాలు

ఇంజనీర్ల అవినీతికిది పరాకాష్ట కాదా

ఇక్కడ పట్టించుకునే నాధుడే కనిపించడు

సబ్‌కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం

కాలువ సైజ్ తగ్గించడానికి అనుమతులెవరిచ్చారు



అశ్వారావుపేట/ప్రభాతవార్త

ప్రభుత్వాలు అనుక్షణం గొప్పగా చెప్పుకుతిరిగే అత్యంత ప్రతిష్మాత్మక "సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్" మెగా ప్రాజెక్ట్ నిర్మాణాల్లో దారుణాలు బయటపడుతున్నాయి. నేదురుమిల్లి జనార్ధనరెడ్డి హయాంలో డిశెంబర్ 1990 నుంచి అక్టోబర్ 1992 మధ్యన..,నాటి పంచాయతీరాజ్ మంత్రిగా పనిచేసిన జలగం ప్రసాదరావు మేధస్సు నుంచి లోకకళ్యాణార్థం ఉద్భవించిన ఈ గోదారి జాలల తరలింపు యజ్ఞానికి ఆనాటి ఇరిగేషన్ ఇంజనీర్లు ప్రతిపాదించిన అంచనా వ్యయం కేవలం రూ.5వేల కోట్లు కాగా.,దీనికి నానారకాల డిజైన్లు అద్ది ఇటుతిప్పి ఇటు తిప్పి.,ఈరోజున ఏకంగా రూ.24వేల కోట్ల కు తెచ్చిపెట్టారు. ఇంత పెద్దమొత్తపు ప్రజాధనాన్ని ఖర్చుపెడుతున్న ఎత్తిపోతల పనుల్లో అవినీతి పతాకస్థాయికి చేరినట్లు.,ఉన్నతస్థాయి ఇంజనీరింగ్ పర్యవేక్షణ లోపించినట్లు స్పష్టంగా కనిపిస్తున్నది. 2వ పేజీలో...

## తాగునీటి ఎద్దడి లేకుండా పటిష్ట కార్యాచరణ చేపట్టాలి : డిప్యూటీ సీఎం

కొణిజర్ల జూలై 23ప్రభాత వార్త:

16వ పేజీలో...










## గర్భిణులకు అన్ని సేవలు అందేలా చర్యలు తీసుకోవాలి

మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



16వ పేజీలో...

కొత్తగూడెం, జూలై 23 ప్రభాతవార్త:

మాతాశిశు ఆరోగ్య సేవల్లో ఎలాంటి నిరక్ష్యాన్నికి తావులేకుండా గర్భిణీలు, బాలింతలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ వైద్య అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్



# సింగరేణి తెలంగాణకు ఆత్మ లాంటిది

## మొదటి పేజీ తరువాయి..

అందించడం మన అందరి బాధ్యత అని ఆయన అన్నారు. గురువారం సత్తుపల్లిలోని సింగరేణి ఓపెన్ కాస్ట్ బొగ్గుగనిని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, ఎనర్జీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మెటల్ , సింగరేణి సి ఎం డి జ్యోతి బుద్ధ ప్రకాష్, లతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గనిలో బొగ్గు లభ్యత, పరిమాణం, బొగ్గు క్వాలటీని పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మైనింగ్ నిర్వహణలో పాటిస్తున్న పద్ధతులు, ఎదురవుతున్న సవాళ్లు, భవిష్యత్తు ప్రణాళికలను ప్రత్యక్షంగా చూడటానికే క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చినట్లు తెలిపారు. ఓవర్ బర్డెన్ అనేది మైనింగ్ లో బయటకు తీసే మట్టి, రాతి వ్యర్థం. బొగ్గు అనేది సింగరేణికి ప్రధాన రాబడి తెచ్చే అత్యంత విలువైన వనరుగా ఆయన అన్నారు. కాంట్రాక్టర్లకు ఓబి తీసినా, బొగ్గు తీసినా వాల్యూమ్ ప్రకారమే బిల్లులు వస్తాయి కాబట్టి వారి దృష్టిలో రెండూ ఒక్కటే అనిపించవచ్చని, సింగరేణి యాజమాన్యానికి మాత్రం ఓవర్ బర్డెన్, బొగ్గు మధ్య ఉన్న వ్యత్యాసం చాలా స్పష్టంగా తెలిసి ఉండాలన్నారు. ఫేస్ వద్ద బ్లాస్టింగ్ జరిపి, లోడింగ్ చేసే సమయంలో బొగ్గులో ఓవర్ బర్డెన్ మట్టి, రాళ్ళు కలవకుండాచూడాలన్నారు. ప్రతీ షావల్ దగ్గర, ప్రతీ లోడింగ్ పాయింట్ దగ్గర మన అధికారులు ఉండి కంటిన్యూయస్మానిటరింగ్ చేయాలన్నారు. నాణ్యత లేని బొగ్గును రవాణా చేయడం వల్ల అనవసరమైన ట్రాన్స్ పోర్ట్ ఖర్చులు పెరగడమే



కాకుండా, థర్మల్ పవర్ ప్లాంట్లలో ప్రొడక్షన్ తగ్గిపోయిట్రిప్ అవుతాయని అన్నారు. కల్తీ లేని నాణ్యమైన బొగ్గును మాత్రమే జెన్ కోకు ఇతర కస్టమర్లకు సరఫరా చేయాలని అధికారులకు సూచనలుచేశారు. ఒకప్పుడు బొగ్గు రంగంలో ఏకఛత్రాధిపత్యం ఉండేదని, ఈ రోజు పరిస్థితి మారిందని అన్నారు. మార్కెట్‌లో ప్రైవేటు సంస్థలు పోటీకి వస్తున్నాయని, విదేశాల నుంచి ఖిఇంపోర్టెడ్ కోల్ఖి వస్తోందన్నారు. ఈ కాంపిటీటివ్ మార్కెట్ లో సింగరేణి నిలబడాలంటే అత్యంత నాణ్యమైన బొగ్గునుఉత్పత్తిచేయాలన్నారు. అంతేకాక బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గించడం ముఖ్యమని తెలిపారు. గత పదేళ్ల కాలంలో కొత్త కోల్ బ్లాక్స్ వేలంలో సింగరేణి పాల్గొనకపోవడం వల్ల చాలా అవకాశాలను కోల్పోయామని డిప్యూటీ సీఎం అన్నారు. ఒక కోల్ బ్లాక్ వేలంలోదక్కించుకుని, అక్కడ భూసేకరణ, అటవీ అనుమతులు సాధించి మైనింగ్ ప్రారంభించడానికి కనీసం 7 నుంచి 8 ఏళ్ల సమయంపడుతుందన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి కనీసం 10 ఏళ్ల ముందస్తు ప్రణాళికతో పని చేయాలని అన్నారు. రాబోయే పదేళ్లలో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ ఎంత పెరుగుతుంది? దానికి ఎంత బొగ్గు అవసరం? అనేదానిపై సింగరేణి యాజమాన్యం జెన్ కో యాజమాన్యం కలిసి కూర్చుని ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాడిచర్ల2, నైని వంటి బ్లాక్‌లకు సంబంధించి పెండింగ్‌లోఉన్నభూసేకరణ, ఫారెస్ట్ అనుమతుల సమస్యలను వేగంగా పరిష్కరించామని అన్నారు. రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా జరిగే నూతన కోల్ బ్లాక్స్ వేలంలో సింగరేణి పాల్గొనేలా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. ప్రపంచం మొత్తం ఈ రోజు గ్రీన్ ఎనర్జీ వైపు వెళ్తోంది. సింగరేణి కూడా కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం కాకుండా సోలార్ ఎనర్జీ రంగంలోకి వేగంగా అడుగులు వేయాలన్నారు. భవిష్యత్తులో థర్మల్ పవర్‌కు ప్రత్యామ్నాయంగా సోలార్, పంప్డ్ స్టోరేజ్, హైడ్రోజన్, న్యూక్లియర్ ఎనర్జీవాడకంపెరుగుతుందని అన్నారు. దీనికి అనుగుణంగా సింగరేణి సోలార్ పవర్ ఉత్పత్తిపై మరింత దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. మైనింగ్ రంగంలో సింగరేణి సంస్థకున్న అపారమైన అనుభవం, నిపుణులైన సాంకేతిక శక్తి కేవలం బొగ్గుకే పరిమితం కాకూడదన్నారు. సెమీకండక్టర్లు, చిప్ తయారీకి అవసరమైన క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్ మినరల్స్ అన్వేషణ, మైనింగ్ ప్రక్రియలోకి సింగరేణి ప్రవేశించాలని ఆయన పిలుపునిచ్చారు. సింగరేణిని కాపాడుకుంటూ, లాభాల బాట పట్టిస్తూ, ప్రపంచ స్థాయిలో నిలబెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి సహాయ సహకారాలైనాఅందించడానికి సిద్ధంగా ఉందని డిప్యూటి సీఎం అన్నారు. అధికారులు, ఇంజనీర్లు, కార్మికులు సమన్వయంతో పనిచేసి సింగరేణి ప్రభను మరింతగా వెలిగించాలని డిప్యూటీ సీఎం అన్నారు. అనంతరం కిష్టారంలో నిర్మించిన క్వార్టర్ల ను డిప్యూటీ సీఎం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్, వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్, జనకో సీఎండీ హరీష్, సింగరేణి డైరెక్టర్ గౌతమ్ పోట్రూ, ఖమ్మం కలెక్టర్ దివాకర్ టిఎస్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్య నారాయణ, సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, సింగరేణి డైరెక్టర్లు ఎల్. వి. సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, యం. తిరుమల రావు, సింగరేణి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్, జేవిఆర్, కిష్టారం,ఓసి ప్రాజెక్టు అధికారులు ఎన్విఆర్ ప్రహ్లాద్, సునీల్ వర్మ, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు మున్సిపల్ చైర్ పర్సన్, వైఎస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహనా కమల్ పాషా, బొంతు సుమలత వేణు, సత్తుపల్లి, ఏం షోరూ, మండల పార్టీల అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, కాసర చంద్ర శేఖర్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కూలిన పిల్లర్ ముక్కని ఏం చేశారు !?

## మొదటి పేజీ తరువాయి..

9వేల క్యుసెక్కుల జలనిధి ఒరవడిని తట్టుకోవాల్సిన ప్రధాన కాలువ 48వ కిలోమీటర్ స్ట్రెచ్ వద్ద నిర్మించిన "సూపర్‌పాసేజ్" పిల్లర్ నిలువునా నేలకొరిగిన ఉదంతం..రాష్ట్రస్థాయిలో చర్చకు దారి తీసింది. గత ఏడాది మార్చిలో సంభవించిన ఈ దుర్ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా స్వయంగా జోక్యం చేసుకుని ఆందోళన వ్యక్తం చేయడం తెలిసిందే. తక్షణం ఇక్కడ నాణ్యతతో కూడిన కొత్త నిర్మాణాన్ని (కూలిన పిల్లర్ రీప్లేస్) చేపట్టాలని ఆదేశిస్తే అలాగే చేస్తామని ఇరిగేషన్ ఉన్నతాధికారులు నమ్మబలికారు. తీరా వీళ్ళు చేసిన నిర్వాకమేంటో నిన్నటి వార్తలో వివరించాం. ఐతే ఈవిషయంలో ఎంతటి నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యం, భయంలేని తనం.,వంటివి బయటపడుతున్నాయో గమనిస్తే.. పదికాలాలపాటు ఉండాల్సిన ఈ నిర్మాణ భవిష్యత్తుపై సగటు ప్రజానీకానికి సందేహాలు కలుగుతున్నాయి.

### కూలిన పిల్లర్ ముక్కని ఏం చేశారు ?

సూపర్‌పాసెజ్ ఎడమ వైపు (ముల్కలపల్లి వైపు నుంచి వెళుతున్నప్పుడు) పిల్లర్ పునాదులతో సహా కూలి నేలమీద పడింది. సరే.,దీనిపై నానా రభస జరిగి.,తిరిగి నిర్మిస్తామని ఇరిగేషన్ హామీ ఇచ్చింది. ఎందుకంటే వ్యవహారం ముఖ్యమంత్రి దాకా చేరింది కాబట్టి.,పునరుద్ధరణ నిజాయితీగా ఉంటుందని అంతా అనుకున్నారు. తీరా ఈరోజు అక్కడికి వెళ్ళి పరిశీలిస్తే.,పరిస్థితి వేరుగా ఉన్నది. గత ఏడాది నేలవాలిన "పిల్లర్ ముక్క" అక్కడెక్కడా లేదు. ఒకవేళ కూలిన ప్రదేశంలో ఇంజనీర్లు "కొత్త కాలమ్" వేసి ఉంటే.,కూలిపోయిన పాత ముక్క చుట్టుపక్కల ఎక్కడైనా కనిపించాలి కదా. ఎందుకంటే ఇక అది దేనికీ పనికిరాదు. కాబట్టి అంత బరువైన దాన్ని అధికారులు మరోచోటకి రవాణా చేసి పట్టుకుపోతారని అనుకోడానికి వీల్లేదు. దాంతో ఎవరూ ఏమీ చేసేది ఉండదు. కాబట్టి క్రెయిన్ సాయంతో తీసి పక్కన ఎక్కడైనా వదలివేసి ఉంటారనే అంతా అనుకున్నారు. కానీ ఆ అత్యంత బరువైన నిరర్ధక కాలమ్ పీస్ పరిసరాల్లో లేనేలేదు. దీంతో అనుమానాలు పెరుగుతున్నాయి. ఈ అడవిలో ఎవరూ వచ్చి చూస్తారులే అనే తెగింపుతో., కూలిన ముక్కనే యధాస్థానంలో నిలబెట్టి తూతూమంత్రంగా పైపై సిమెంట్ పూతలు పూసి పనికానిచ్చేశారా అనే సందేహాలు కలుగుతున్నాయి. కూలిన పిల్లర్ వైపుకి కాలువలో నీరు రాకుండా కరెక్ట్‌గా ఇక్కడే "బాటిల్‌నెక్" డిజైన్‌తో కూడిన కాంక్రీట్ వాల్ కట్టి నీటిని డైవర్ట్ చేయడం జరిగింది. అంటే వీరి నిర్మాణాలపై వీళ్ళకే నమ్మకం లేదనేగా. ఈ చర్యతో ఇరిగేషన్ మరింత చిక్కుల్లో పడినట్లే అయింది. నిజంగా ఇలానే జరిగి ఉంటే కూలిన సిమెంట్ దిమ్మనే నిలబెట్టి కథ నడిపి ఉంటే (నడిపారా లేదా అనేది ఇంజనీర్లు చెప్పాలి. అప్పటి దాకా అనుమానమే) దీని ఏజన్సీ..ప్రభుత్వానికి పొడిచిన వెన్నుపోటు సామాన్యమైంది కాదనే చెప్పాలి. ఎందుకంటే మంత్రులు దీనికోసం నిరంతరం ఎంతగా తాపత్రయ పడుతున్నారో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. "ఒకవేళ" కూలిన పాత పిల్లర్నే నిలబెట్టి ఉంటే సాంకేతికంగా కూడా అది పనికిమాలిన పనే. సాంకేతిక నిపుణులు చెబుతున్నదాని ప్రకారం ఒక ఆర్‌సిసి కాలమ్ ధ్వంసమైతే దానిలోని యావత్‌శక్తి నిర్వీర్యమవుతుంది. అలాటి భాగాన్ని తిరిగి తీసుకోవడం(పిక్డ్అప్), నిలబెట్టాని యత్నించడం(స్టుడ్‌బ్యాకప్), బిగించేందుకు సిద్ధపడటం(గ్లాడ్) వంటి చర్యలు పూర్తిగా నిషిద్ధం. కూలిన పిల్లర్‌ని ముక్కలు ముక్కలుగా కొట్టిపారేసి.,ఆ ప్రదేశాన్ని శుభ్రం చేసి.,తిరిగి "సాయిల్‌బేరింగ్ టెస్ట్ (ఎస్‌బిటి)" చేసి తదనుగుణ పారామీటర్ల ప్రకారం కొత్త పిల్లర్ వేయాల్సిందేనని టెక్నికాలిటీస్ కోడైకూస్తుంటే.., మరి 48కిలోమీటర్ స్ట్రెచ్ వద్ద సూపర్‌పాసెజ్‌పై కూలిన పిల్లర్‌ని సమూలంగా తీసేసి కొత్తది నిర్మించారా లేక దాన్నే నిలబెట్టారా అనే విషయాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఇంజనీర్లమీద ఉన్నది. తక్షణం వాళ్ళు స్పందించాలి. లేకపోతే ఇదంతా నిజమేనని భావించాల్సి వస్తుంది. గురువారం నాడు ప్రభాతవార్త ఇదే విషయాన్ని వెల్లడించినా.,నీటిపారుదల కనీసమైనా స్పందించలేదు. మీరు రాసిన వార్త తప్పని గానీ.,ఒప్పని గానీ ప్రకటించలేదు. ఇదంతా కేవలం పత్రికా వార్తలతో ఆగేలా లేదు. కొన్ని గిరిజన సంఘాలు దీనిపై ఎన్‌జిటి ని ఆశ్రయించేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి.

# టిజిఎండిసి కొత్త రాజ్యాంగం

## మొదటి పేజీ తరువాయి..

అతలాకుతలం అయిపోయింది. తన రోజువారీ అక్రమ వసూళ్లకు గండి పడకుండా ఆయన అనుసరిస్తున్న విధానాలు పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజా రవాణా వ్యవస్థను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఇటీవల రామానుజవరం ఇసుక రీచ్ లో లోడింగ్ కోసం వచ్చిన ఇసుక లారీలు సృష్టించిన ట్రాఫిక్ ఇబ్బందులకు ఓ అభాగ్యుడు అత్యవసర వైద్య సేవలు అందక ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన మణుగూరు ప్రాంతంలో ఇసుక రీచ్ ల నిర్వహణ పై పెద్ద ఎత్తున విమర్శలకు దారి తీసింది. రోజువారీగా వందలాది లారీలు ఇసుక లోడింగ్ కు రావటం మూలంగా మణుగూరు ఏటూరునాగారం ప్రధాన రహదారిపై సృష్టిస్తున్న ఇబ్బందులకు ప్రజా జీవనం గంటల కొద్దీ స్తంభించిపోతుంది. ప్రతిరోజు లారీల రద్దీ తీవ్రత మూలంగా ఎదురవుతున్న ఇబ్బందుల పై మీడియా సవివరంగా కథనాలు రాస్తున్నా పాలకులనుంచి కనీస స్పందన కరువై పోయింది. ఒక్క



మణుగూరుమండల పరిధిలో నే గోదావరి నుంచి ఇసుక తరలించుకు పోయేందుకు 14 రీచ్ లకు అనుమతులు ఉన్నాయి. ప్రతి రీచ్ నుంచి రోజు వారిగా తక్కువలో తక్కువ 50 లారీలకు తగ్గకుండా లోడింగ్ జరుగుతుంది. కొన్ని రీచ్ లలో రోజుకి 200 లారీలు కు పైబడి రాత్రి,పగలు తేడా లేకుండా ఏకంగా గోదావరి నదిలోనే లోడింగ్ చేస్తున్న ఘటనలు కోకొల్లలు. రైజింగ్ కాంట్రాక్టర్లు తాము చేస్తున్న అక్రమానికి తగ్గట్టుగా అధికారులకు...కాదు ,కాదు టి జి ఎం డి సి జిల్లా అధికారికి గట్టిగానే ముడుపులు చెల్లిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది కాక డి డి లు కట్టి రీచ్ లకు వచ్చే ఒక్కోలారీ వద్ద 2 నుంచి 3 వేల రూపాయలు లోడింగ్ చార్జీల పేరిట రైజింగ్ కాంట్రాక్టర్లు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. ఇలా వసూలు చేసిన సొమ్ములో ప్రతి లారీకి సదరు శాఖ ఉన్నతాధికారి రూ 600 లు వాటా రూపంలో ప్రతి రోజు చెల్లిస్తున్నట్లు తెలిసింది. రమారమి జిల్లా వ్యాప్తంగా ఆ అధికారి అక్రమ సంపాదన రోజుకు రూ.3 లక్షలు దాటుతుందని కాంట్రాక్టర్లు గుసగుస లాడుకుంటున్నారు. తన అక్రమ సంపాదన ఏ మాత్రం గండి పడకుండా సదరు అధికారి ప్రతి ప్రభుత్వ శాఖను, ప్రభుత్వ రంగ సంస్థలను మోఖికంగా బెదిరిస్తూ రవాణా ఇబ్బదులను గట్టెక్కిస్తున్నట్లు సమాచారం. ప్రధానంగా మణుగూరు ఓపెన్ కాస్ట్ కోసం సింగరేణి వేసుకున్న రోడ్డు ను తన సొంత రహదారి గా వాడుకుంటూ సృష్టిస్తున్న అరాచకం అంతా ఇంతా కాదు. మణుగూరు ఓసి నుంచి నిత్యం బీటీపీఎస్ కు బొగ్గు రవాణా చేయాల్సిన లారీలు కదిలే వీలు లేకుండా సి ఎస్ పి నుంచి ఓసి వరకు ఉన్న సింగరేణి దారి మొత్తం ఆక్రమించు కొంటున్న ఇసుక లారీలు ఆ దారిని పార్కింగ్ యార్డ్ మార్చేస్తున్నారు. ఇదే కాకా స్థానిక యువతకు క్రీడా ప్రాంగణం గా ఉన్న నేతాజీ గ్రౌండ్ లోకి ప్రవేశిస్తూ క్రీడా కారులను,వాకర్స్ ను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఒక్క అధికారి తన అక్రమ సంపాదన కోసం ఇన్ని అరాచకాలకు పాల్పడుతున్న ఏ ఒక్క ప్రజాప్రతినిధి,ప్రతిపక్ష పార్టీలు నోరు విప్పక పోవటం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇసుక రీచ్ ల ప్రారంభానికి ముందే రోడ్డు మార్గం,లారీల పార్కింగ్ యార్డ్ సౌకర్యాలు కూడా అన్వేషించాల్సిన అధికార యంత్రాంగం అవన్నీ గాలికి వదిలేసి స్థానిక ప్రజల కనీస అవసరాలు తీర్చే రోడ్ల పై పడి వాటిని నామరూపాలు లేకుండా చేస్తూ కోట్ల రూపాయల వ్యాపారం చేస్తుంటే ప్రభుత్వం ఉందా?లేదా?అన్న అంశం ప్రశ్నర్ధకంగా మారింది.

# నేడు కోటమైసమ్మ తల్లి జాతర దుకాణాల వేలం

కారేపల్లి, జులై 21 ప్రభాతవార్త

దసరా సందర్భంగా ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి జాతరలో దుకాణాల ఏర్పాటుకు వేలం పాటను శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎండోమెంట్,ఈవో కటుకూరి వెంకటయ్య తెలిపారు. మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ ఆలయ ప్రాంగణంలో గురువారం వారు మాట్లాడుతూ. దేవదాయశాఖ కమీషనర్ ఉత్తర్వులు అనుసరించి జాతరలో కొబ్బరికాయలు, పూజసా మాగ్రి!!! అమ్మకొనే లైసెన్స్ హక్కు వేలం పాటను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 11 రోజుల పాటు కాలపరిమతి గాను వేలంలో పాల్గనువారు లక్ష రూ. ప్రధమ ధరావతు సొమ్ము చెల్లించి పాటలో పాల్గనా లన్నారు. హెచ్చుపోటదారులకు 2లైసెన్స్ హక్కులు కల్పించటం జరుగుతుం దన్నారు. .బహిరంగవేలములో లైసెన్స్ హక్కులో పాల్గొనువారు వేలము యొక్క ధరావత్తు నగదు రూపేణ చెల్లించి పాల్గొనవలెను. ఫోన్ పేలు చెల్లనేరవు. బహిరంగవేలములో పాల్గోన దలచినవారు ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీ తప్పని సరిగా ఇవ్వాలన్నారు. బహిరంగ వేలంపాట లైసెన్స్ హక్కు కాలపరిమితి 15102026 గురువారం నుండి 25102026 ఆదివారం వరకు 11 రోజులు మాత్రమే అమలులో ఉంటుందని పేర్కొన్నారు.



# 23 కిలోల గంజాయి స్వాధీనంఐదుగురు అరెస్ట్..

కల్లూరు, జులై 23, ప్రభాతవార్త

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్ఐ హరిత సిబ్బందితో కలిసి నిర్వహించిన పెట్రోలింగ్‌లో కాశ్మీర్ శివాలయం సమీపంలో అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా 12 ప్యాకెట్లలో గంజాయి లభ్యమైంది. మరో ఇద్దరు నిందితులు ద్విచక్ర వాహనాలను అక్కడే వదిలి పరారయ్యారు. ఈ ఐదుగురు సభ్యుల ముఠాను కల్లూరు పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ.11.55 లక్షల



విలువైన 23.100 కిలోల ఎండు గంజాయి, ఒక ఆటోరిక్షా, రెండు ద్విచక్ర వాహనాలు, ఐదు మొబైల్ ఫోన్లు, రూ.5 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు కల్లూరు ఏసీపీ వసుందరా యాదవ్ తెలిపారు. ప్రాథమిక విచారణలో ఒడిశాలోని మల్కనగిరి జిల్లా నుంచి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి పాల్వంచ, కొత్తగూడెం, హైదరాబాద్ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నట్లు నిందితులు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు మహమ్మద్ అన్వర్ తన బంధువులు, ఇతర సహచరులతో కలిసి గంజాయి రవాణా, నిల్వ, విక్రయాలకు పాల్పడుతున్నట్లు వెల్లడైంది. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తులింగయ్య, కల్లూరు ఎస్ఐ డి. హరితతో పాటు పోలీసు సిబ్బందిని ఏసీపీ వసుంధర యాదవ్ అభినందించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల రవాణా, నిల్వ, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించే వారి వివరాలు గోప్యంగా ఉంచి తగిన పారితోషికం అందజేస్తామని ఏసీపీ వసుందరా యాదవ్ హెచ్చరించారు.

# మణుగూరులో పోలీస్ నాకాబందీ..

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 23:

మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం మణుగూరు పట్టణంలో నాకాబందీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 66 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలు, ఒక టాటా మ్యాజిక్, రెండు ట్రాలీలు, రెండు ట్రాక్టర్లు.. మొత్తం 74 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాహనదారులు తప్పనిసరిగా సరైన పత్రాలు, హెల్మెట్ కలిగి ఉండాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పి రవీంద్రారెడ్డి, సీఐ పాటి సిఐ నాగబాబు, ఎస్సైలు నగేష్ కుమార్, రాహుఫ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# తప్పిన పెను ప్రమాదం అర్ధరాత్రి ఆర్టీసీబస్సు బీభత్సం.

## క్షణకాలం గాలిలో ప్రయాణికుల ప్రాణాలు.

అశ్వాపురం,ప్రభాతవార్త, జూలై 23:

అశ్వాపురం మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై పోలీస్ స్టేషన్ ఎదురుగా బుధవారం అర్ధరాత్రి కొత్తగూడెం నుండి మణుగూరు వైపుగా ప్రయాణిస్తున్న బస్సు డ్రైవర్ తప్పిదం వలన ఏకంగా రోడ్డుకు మధ్యలో



ఉన్న డివైడర్ ఎక్కించేశాడు. దీంతో క్షణకాలం ప్రయాణికుల ప్రాణాలు గాల్లో తేలియాడాయి. ఒక్క సారిగా బస్సు భారీ కుదుపు తో ఉలిక్కి పడిన ప్రయాణికులు దిగి చూడగా బస్సు సెంటర్ డివైడర్ ఎక్కి గాల్లో తెలియాడుతున్న దృశ్యం కనిపించడంతో ప్రయాణికులకు క్షేమంగా ఉండటంతో ఊపిరి పీల్చుకున్నారు. ఆర్. అండ్. బి శాఖ వారు సైన్ బోర్డు లు సిగ్నల్ సింబల్స్ లైటింగ్ భద్రత ఏర్పాటు చేయకపోవటం వల్లనే ఈ సంఘటన జరిగిందని ఇప్పటికైనా అధికారులు స్పందించి పెను ప్రమాదాలు సంభవించక ముందే మేల్కొని సిగ్నల్ బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు,మండల ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థిని అపహరణ యువకుడిపై పోక్సో కేసు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

మైనర్ బాలికను ప్రేమ పేరుతో అపహరించిన ఘటనలో పోలీసులు ఓ యువకుడిపై పోక్సో కేసు నమోదు చేశారు. బూర్గంపహాడ్ ఎస్సై మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. దుమ్ముగూడెం మండలానికి చెందిన బాలిక బూర్గంపహాడ్ లోని కేజీబీవీలో ఇంటర్ సెకండియర్ చదువుతోంది. అశ్వాపురం మండలం కల్యాణపురం గ్రామానికి చెందిన యువకుడు ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి ఆ మైనర్ బాలికను అపహరించాడు. ఈ ఘటనపై బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా ఆ యువకుడు బాలికను వివాహం చేసుకున్నట్లు గుర్తించారు.




# చోరీ కేసులో నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష రూ.30 వేల జరిమాన

## మూడు నెలల్లోనే శిక్ష ఖరారు

కారేపల్లి జూలై 23 ప్రభాతవార్త

తాళాలు వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కిన నిందితుడికి మూడేళ్ల కఠిన కారాగార శిక్షను విధిస్తూ ఖమ్మం థర్డ్ జేఎఫ్ సీఎం అడిషనల్ కోర్టు జడ్జి తీర్పునిచ్చారు. చోరీ కేసులో నిందితుడు ఎండి. అబ్దుల్ మతీన్ కు మూడు ఏళ్ల జైలు శిక్ష 30 వేల రూపాయలు జరిమానా విధిస్తూ ఖమ్మం కోర్టు జడ్జి అరవ ప్రవీణ్ గురువారం తీర్పునిచ్చారు. కారేపల్లి ఎస్ఐ గోపి తెలిపిన వివరాల ప్రకారం.. కారేపల్లి రైల్వే స్టేషన్ రోడ్ లో ఏప్రిల్ నెలలో తాళం వేసి ఉన్న ఓ ఇంట్లో చోరీ జరిగిన విషయంపై కారేపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. దొంగతనానికి పాల్పడిన అబ్దుల్ మతీన్ ను అదుపులోకి తీసుకొని చోరీ సొత్తును రికవరీ చేసి కేవలం రెండు నెలల్లోనే ఎస్ఐ గోపి చార్జ్ షీట్ వేయగా కోర్టు కానిస్టేబుల్ నాగేశ్వరరావు ప్రాసిక్యూషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేయించారు.

# ముగ్గురు మహిళలకు 6 నెలల జైలు శిక్ష

భద్రాచలంక్రైమ్ , ప్రభాతవార్త జూలై 23:

భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు గోల్డ్ షాపులో వెండి వస్తువులు చోరీ చేసిన కేసులో ముగ్గురు మహిళలకు ఆరు నెలల సాధారణ జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.500 జరిమానా విధిస్తూ గురువారం తీర్పు వెలువరించింది. ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వి. శివనాయక్ ఈ మేరకు తీర్పునిచ్చారు. కేసు వివరాల ప్రకారం, భద్రాచలంలోని ఓ గోల్డ్ షాపులో సుమారు రూ.30 వేల విలువైన వెండి వస్తువులను చోరీ చేసినట్లు అభియోగాలు రుజువుకావడంతో నిందితులు భూక్య కేల, గుగులోతు మీరా, భూక్య వసంతలకు ఆరు నెలల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.500 జరిమానా విధించారు. ఈ కేసులో బాధితురాలు బర్ల నాగలక్ష్మి ్మ కాగా, శిక్షపడిన ముగ్గురు మహిళలు మహబూబాబాద్ జిల్లా, నర్సింహులపేట మండలం, ముజిమడుగు గ్రామంలోని బొడ్డు తండాకు చెందినవారని కోర్టు రికార్డులు పేర్కొన్నాయి

# వృద్ధురాలి కంట్లో కారం చల్లి మెడలో బంగారు గొలుసు అపహరన

**తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామంలో బుధవారం అర్ధరాత్రి జరిగిన సంఘటన.**

**వరుస దొంగతనాలతో బెంబలెత్తుతున్న తిరుమలాయపాలెం మండల ప్రజలు**

**దొంగలా మజాకా అని పోలీసులకు సవాలు విసురుతున్న దొంగలు.**

**దొంగలను పట్టుకోవడానికి గాలింపు చర్యలు ముమ్మరం చేసిన పోలీసుయంత్రాంగం.**

తిరుమలాయపాలెం ప్రభాత వార్త జూలై 23

తిరుమలాయపాలెం మండల పరిధిలో వరుస దొంగతనాలు జరుగుతున్న తీరును చూసి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇటీవల కొద్ది రోజుల క్రితం పిండిప్రోలు గ్రామంలో వృద్ధురాలు అయిన మహిళ చెన్న . సుగుణమ్మ ఇంట్లోకి దొంగలు వెళ్లి కంట్లో కారం చల్లి ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కొని దోచుకెల్లే క్రమంలో ఆమె ప్రతిగటించగా దుండగుడు ఆమె తలపై బలమైన ఆయుధంతో కొట్టి బంగారు గొలుసుని తీసుకువెళ్లిన క్రమంలో దుండగులు కొట్టిన దెబ్బకి తలకు బలమైన గాయమై సుగుణమ్మ చనిపోయింది. ఈ హత్య ఉదంతం అంతా కూడా వారం రోజులు తిరగకుండానే మండల ప్రజలు ఈ ఘటన మరువకముందే దుండగులు పోలీసులకు మరో సవాల్ విసిరారు. అదే తిరుమలాయపాలెం మండలంలోని బీరోలు గ్రామంలో ఆవుల భద్రయ్య, అతని భార్య శకుంతల 80 సంవత్సరాల వయో వృద్ధులు బుధవారం రాత్రి నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో దుండగుడు మెల్లగా వచ్చి వెనుక వైపునున్న ఇనుప ఊసలతో ఉన్న తలుపు వెనకాల నుండి గడి పెట్టి ఉండగా ఆ గడిని చేతివేళ్లతో తీసి భద్రయ్య , శకుంతల నిద్రిస్తున్న బెడ్ వద్దకు వచ్చి ఇరువురిపై ముఖాన కారం చల్లి ఆవుల శకుంతల మెడలో ఉన్న రెండున్నర తులాల బంగారు గొలుసును మెల్లగా తీస్తుండగా ఆమె కళ్ళు తెరిచి చూడగా ముఖం పై పడిన కారం మండుతుండడంతో చూచి చూడలేని స్థితిలో ఆమె ఉన్నప్పుడు దుండగుడు మెడలోని గొలుసును లాక్కొని మెల్లగా బయటకు వెళుతన్న విషయాన్ని గమనించిన భర్త భద్రయ్య ఎవరు ఎవరు అని గద్దించగా వచ్చిన దుండగుడు అతని ఇంటి పక్కనే పెట్టి ఉన్న బైకును తీసుకొని అక్కడినుండి పారిపోయాడని ఇంతలో భద్రయ్య లేచి దొంగ దొంగ అని అరుస్తుండగా ప్రక్కనే ఉన్న తన కూతురు ప్రక్క ఇంటి అతను వచ్చి చూడగా అప్పటికే దుండగుడు పరారైనట్లు తెలుసుకున్నారు. వచ్చిన దుండగుడు తలకి హెల్మెంట్ పెట్టుకున్నాడని చేతిలో కారం పాకెట్ ఉన్నదని, తాళ్ళం బుర్ర కూడా ఉన్నదని తెలిపాడు. అదేవిధంగా ఇదిలా ఉండగా పిండిప్రోలు గ్రామంలో హత్యకు గురైన సుగుణమ్మ ప్రతిఘటించినట్లు , ఆవుల శకుంతల కూడా ప్రతిఘటించి ఉన్నట్లయితే ఈమె కూడా సుగుణమ్మ హత్యకు ఎలా గురైందో అలాగే హత్యకు గురయ్యేదని కుటుంబ సభ్యులు వారి యొక్క రోదనను వెళ్ళబోసుకున్నారు. ఏది ఏమైనా పిండిప్రోలులో జరిగిన సంఘటన బుధవారం అర్ధరాత్రి బీరోలు లో జరిగిన సంఘటన రెండూ ఒక్కరే చేసి ఉన్నట్లుగా ఉన్నదని ప్రజలు అంటున్నారు ఇట్టి దొంగతనం జరిగిన విషయం శకుంతల బంధువులు పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన విషయాన్ని తెలుసుకున్న పోలీసులు ఘటన జరిగిన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.






# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

**పోస్టర్‌ను ఆవిష్కరించిన రావులపల్లి , మానే**

**భద్రాచలం, ప్రభాతవార్త జూలై 23:**

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న రౌండ్ టేబుల్ సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను గురువారం భద్రాచలంలో బీఆర్ఎస్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల ఉన్నత విద్యకు స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎంతో కీలకమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఈ నిధులు సకాలంలో విడుదలయ్యేవని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు రూ.10,000 కోట్ల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శనివారం ఉదయం 10 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యానగర్‌లోని కమ్మవారి కళ్యాణ మండపంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,



కంటెస్టెడ్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఏనుగుల రాకేష్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, భద్రాద్రి కొత్తగూడెం బీఆర్ఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు హాజరుకానున్నట్లు వెల్లడించారు. బీఆర్ఎస్ నాయకులు, విద్యార్థులు, కళాశాలల యాజమాన్యాలు, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు కీసరి యువరాజు, కొలిపాక శివ, ఇమంది నాగేశ్వరరావు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు

## రామయ్య కళ్యాణం చూతము రారండి

**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త జూలై 23**



భద్రాద్రి, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం గురువారం ఘనం గా ఆలయ పండితులు నిర్వహించారు. స్వామి వారి ఆలయాలకు అనుబంధమైన శ్రీ లక్ష్మీ ్మ తయారుఅమ్మవారి కి మరియు ఈ పవిత్ర వేడుకలో ముందుగా మూలవరులకు ఆంజనేయు ల వారుకూడా భక్తులకు కన్నుల విందు చేసారుఅభిషేకం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులకు అలంకరించి సీతారామచంద్ర స్వామి వారి దివ్య కళ్యాణాన్ని వైదిక సాంప్రదాయ పద్ధతిలో జరిపించారు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కూడా కళ్యాణ ఘట్టంలో పాల్గొని ఆ దివ్య దంపతుల ఆశీర్వాదాలు పొందారు వేదఘోషలు మంగళ వాయిద్యాలు మరియు జైశ్రీరామ్ నామస్మరణ మధ్య ఆలయ ప్రాంగణం అంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది అనంతరం భక్తులకు తొలి ఏక దశి 25 వ తారీకు కావటం వలన తెలంగాణ రాష్ట్ర బంధు కారణం గా 3రోజులు వరుసగా సెలవులు ఉండటం తో భక్తులు కిటకిట లా దుతున్నారు ఆలయ అధికారులు ఏర్పాట్లనుసమర్థవంతంగా నిర్వహించారు సీతారామచంద్ర స్వాముల వారి నిజ కళ్యాణా న్ని దర్శించి తమ జీవితాల్లో ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు ఐశ్వర్యాలు కలిగించాలని ఆ శ్రీరామచంద్రస్వామివారిని మనసా వాచా కర్మణా కోరుకుంటూ తీర్థప్రసాదాలను తీసుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ పెద్దలు వైదిక సిబ్బంది మరియు ఆలయ అధికారులు అందరూ పాల్గొని కళ్యాణ లడ్డూలు మరియు పులిహోర ప్యాకెట్లను అందజేశారు.

## అతిథి అధ్యాపక పోస్టులు.. దరఖాస్తులకు ఆహ్వానం

**జూలై 27న కొత్తగూడెంలో ఇంటర్వ్యూలు**



**భద్రాచలం, ప్రభాతవార్త జూలై 23:**ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రా చలంలో 2026-27 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీలో సాధారణ అభ్యర్థులు 55 శాతం, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులు సాధించి ఉండాలని పేర్కొన్నారు. పీహెచ్‌డీ, నెట్, స్లెట్, సెట్ అర్హతలు కలిగి బోధనా అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలి

- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి
- ఎన్‌టీఏను రద్దు చేయాలని డిమాండ్




**భద్రాచలం క్రైమ్, జూలై 23:** నేడు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న విద్యా సంస్థల బంద్‌ను విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్ పిలుపునిచ్చారు. ఢిల్లీలో తమ న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా ఆందోళన చేపట్టిన విద్యార్థి, యువజన సంఘాలపై పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించడం, లాఠీచార్జ్ నిర్వహించడం తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ ఘటనపై స్వతంత్ర, పారదర్శక విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో విద్యారంగాన్ని కేంద్ర ప్రభుత్వం నిరక్ష ్యల్లి చేస్తోందని ఆరోపించిన రవీందర్, నీట్ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలు, జాతీయ పరీక్షల నిర్వహణపై నెలకొన్న అనుమానాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ పరీక్షల నిర్వహణలో వరుసగా తలెత్తుతున్న లోపాలతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జాతీయ పరీక్షల సంస్థ (విగితి)ను రద్దు చేసి, పారదర్శకత, జవాబుదారీతనం, విశ్వసనీయత కలిగిన కొత్త పరీక్షల నిర్వహణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల సమస్యలను అణచివేయకుండా వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ, రేపు నిర్వహించనున్న వామపక్ష విద్యార్థి సంఘాల విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పూర్తి మద్దతు తెలిపి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూర్య, ప్రశాంత్, అనిల్, సాయికిరణ్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం :డాక్టర్ నగేష్

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**



ప్రతి విద్యార్థి పోషక ఆహారం తీసుకుని శక్తివంతంగా ఉండాలని ఆరోగ్యమే మహాభాగ్యం అని మోరంపల్లి బంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నగేష్ అన్నారు. గురువారం మండల పరిధిలోని లక్ష్మీ ్మపురం గ్రామంలో మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ హాస్టల్లో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ వసతి గృహంలో చదువుకుంటున్న విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఏదైనా ఆహారం తినే ముందు తర్వాత చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలని తెలిపారు. వ్యక్తి సామర్థ్యం బట్టి మంచి ఆహారాన్ని తీసుకోవాలని సీజనల్ సమయంలో మంచినీరు వేడి చేసి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. పలువురు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి రక్తం నమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాయం జయ బాబు, ఏఎన్ ఎం జయసుధ, ఆశ వర్కర్లు తదితరులను పాల్గొన్నారు.

## మట్టి పరీక్షల ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**



ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ (ఐ ఐ ఆర్ ఆర్) ఆధ్వర్యంలో రైతులకు మట్టి పరీక్షల యొక్క ప్రాముఖ్యత నేరుగా వరి నాటే విధానంపై గురువారం అవగాహన కల్పించారు దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న పీఏసీఎస్ కార్యాలయం వద్ద ఎఫ్.పి.ఓ అరుంధతి డాక్టర్ కవిరాజు రైతులకు అవగాహన కల్పించారు భూమిలోని పోషక పదార్థాలపై అవగాహన నేరుగా వరి విత్తే విధానం పంటకు అవసరమైన ఎరువులు వినియోగించే విధానం శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై శిక్షణ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సంఘ చైర్మన్ కిలిమి ఎల్లారెడ్డి సీఈవో హిమబిందు కార్యాలయ సిబ్బంది పలువురు రైతులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ నూతన భవనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఎమ్మెల్యే చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ**

**గౌరవరం ఆశ్రమ పాఠశాల సందర్శన**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**





భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు గురువారం దుమ్ముగూడెం మండలంలో పర్యటించి పలు గ్రామపంచాయతీ భవనాలకు ప్రారంభోత్సవాలు చేశారు అలాగే మండలంలోని కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు తొలుత నరసాపురం గ్రామంలో ఉన్న చిన్న అరుణాచల క్షేత్రాన్ని సందర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం డబ్బుఎల్ రేగుబల్లి గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు అనంతరం నడికుడి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన ఒక కార్యక్రమంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ్మ చెక్కులను పంపిణీ చేశారు మండల పరిధిలోని కాశీనగరం గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు అనంతరం గౌరవరం బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాన్ని చేశారు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్య నభ్యసించి భవిష్యత్తు బంగారు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు ఎమ్మెల్యే సూచించారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఎంపీడీవో వివేక్ రామ్ భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ పలువురు గ్రామపంచాయతీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## రైతులు ఆరుదల పంటలు సాగు చేయాలి

**ఏడిఏ తాతారావు సూచన**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**



వర్షపాతం తక్కువగా న మోదు అవుతున్నందున రైతులు ఆరుదల పంటల సాగుకు ప్రాధా న్యత ఇవ్వాలని వ్యవసాయ అధికారి తాతారావు సూచించారు. గురువారం మోరంపల్లి బంజర్ రైతు వేదిక వద్ద రైతులకు కంది విత్తనాలను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. జూన్, జూలై నెలలు ముగింపు దశకు వస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు లేవన్నారు. ఈ నేపథ్యంలో రైతులు వరి సాగును తగ్గించి, కంది, పెసర, మినుము తదితర ఆరుదల పంటలను సాగు చేసుకోవడం మేలని అన్నారు. వరి పంట సాగు చేస్తున్న రైతులు నీటిని పొదుపుగా వినియోగించాలని సూచించారు. పొలానికి అవసరమైన మేరకే నీరు పెట్టి వెంటనే మోటార్లను ఆపివేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో నాగ వైష్ణవి, రైతులు గాదె నర్సి రెడ్డి, సింగం వెంకటేశ్వర్ రెడ్డి, కామిరెడ్డి పద్మ, పండగ రాములు తదితరులు పాల్గొన్నారు.

## 26వ రోజుకు చేరిన కేటీపీఎస్ ఉద్యోగుల నిరసనలు

పాల్వంచ,జూలై 23 ప్రభాతవార్త:



యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటీపిఎస్)లోని ఏహెచ్పి, సీహెచ్పి విభాగాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు కేటీపీఎస్ లో ఉద్యోగుల నిరసనలు గురువారం 26వ రోజుకు చేరుకున్నాయి. అంబేద్కర్ సెంటర్‌లో ఇంజనీర్లు, ఉద్యోగులు, కార్మికులు నిరసన చేపట్టి ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ రంగంలో ప్రభుత్వ సంస్థలను బలోపేతం చేయాలని, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రైవేటీకరణను విరమించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్పీఈజాక్ చైర్మన్ రాజేందర్, కన్వీనర్ ఎస్.కె. యస్మీన్, సెక్రటరీ జనరల్ కరుణాకర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆర్సీహెచ్పిలో ఘనంగా బిఎంఎస్ 72వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రుద్రంపూర్, జూలై 23 ప్రభాతవార్త:



భారతీయ మజ్దూర్ సంఘ్ 72వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రుద్రంపూర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (ఆర్సి హెచ్పి)లో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆర్సి హెచ్పి పిట్ సెక్రటరీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ మొగిలిపాక రవి బీఎంఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సమాజాభివృద్ధికి భారతీయ మజ్దూర్ సంఘ్ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీఎంకెఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ జి.వి. కృష్ణారెడ్డి, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.ఎస్. పవన్ కుమార్, కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ భానోత్ రామ్ సింగ్, రీజినల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోల హరీష్, కాంట్రాక్ట్ కార్మికుల సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు రఘుతో పాటు బీఎంఎస్ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నదానానికి భారీ విరాళం

భద్రాచలం కల్చరర్, ప్రభాతవార్త :



విజయవాడకు చెందిన దాత మహేందర్ చౌదరి తమ మనవడు శ్రీ వేదాంత్ కార్తిక్ సుంకర పేరు మీద గురువారం భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి వారి నిత్య అన్నదాన పథకానికి రూ.5,00,005ల భారీ విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు దాతను అభినందించి, స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలతో సత్కరించారు. స్వామివారి అన్నదాన కార్యక్రమానికి అందించిన ఈ ఉదార విరాళం భక్తులకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు

# కోట్ల ఆస్తి లేకుంటే పెళ్లే కాదా?

**ఆర్యవైశ్య వివాహ వ్యవస్థపై అబ్బాయి తల్లి ఆవేదన..**

**మానవత్వానికే ప్రశ్న...**

**"గుణగణాల కంటే బ్యాంక్ బ్యాలెన్స్‌కే ప్రాధాన్యం"**

**"ఒకే కమ్యూనిటీలో డబ్బున్న వారికి ఒక న్యాయం..**

**లేనివారికి మరో న్యాయమా?"**

**సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న తల్లి వీడియో..**

**చర్చకు దారితీసిన వివాహ వ్యవస్థ**

**కొత్తగూడెం, జూలై 23 ప్రభాతవార్త:** వివాహ బంధం అనేది రెండు కుటుంబాల మధ్య అనుబంధంగా ఉండాల్సిన చోట, ఆర్థిక స్థితిగతులే ప్రధాన ప్రమాణాలుగా మారుతున్నాయనే ఆవేదనను ఓ ఆర్యవైశ్య మహిళ వీడియో రూపంలో వ్యక్తం చేయడం సామాజిక వర్గాల్లో చర్చ నీయాంశమైంది. తన కుమారుడికి పెళ్లి సంబంధాల విషయంలో ఎదురైన అనుభవాలను ప్రస్తావిస్తూ, "అబ్బాయి మంచివాడా? కుటుంబ విలువలు ఉన్నాయా? అమ్మాయిని జీవితాంతం గౌరవంగా చూసు కుంటాడా? అనే విషయాలు కాకుండా, కోట్ల రూపాయల ఆస్తి ఉందా లేదా అన్నదే మొదటి ప్రశ్నగా మారింది" అంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఒకే కమ్యూనిటీలో ఉన్నప్పటికీ డబ్బున్న కుటుంబాలకు ఒక విధంగా, సాధారణ కుటుంబాలకు మరో విధంగా వ్యవహరించడం బాధాకరమని పేర్కొన్నారు. ఆస్తి తక్కువగా ఉందనే కారణంతో అబ్బాయి కుటుంబాన్ని చిన్నచూపు చూడటం, అవమానించడం సమాజానికి మంచిది కాదన్నారు.తన కుమార్తెను ఇచ్చే తల్లిదండ్రులు అబ్బాయి వ్యక్తిత్వం, బాధ్యత, కుటుంబాన్ని పోషించే సామర్థ్యం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని, అత్యాశతో కోట్ల ఆస్తి ఉన్నవారికే ప్రాధాన్యం ఇవ్వడం సరైన పద్ధతి కాదని ఆమె అభిప్రాయపడ్డారు.అంతేకాకుండా, "ఆర్యవైశ్య అబ్బాయిలు వేరే కులానికి చెందిన అమ్మాయిని వివాహం చేసుకుంటే వారిని ఆర్యవైశ్యులుగానే గుర్తిస్తారు. కానీ ఆర్యవైశ్య అమ్మాయి వేరే కులానికి చెందిన వ్యక్తిని వివాహం చేసుకుంటే ఆమెను వేరే కులానికి చెందినదిగా చూస్తారు. ఈ వ్యత్యాసం ఎందుకు?" అంటూ ప్రశ్నించారు. ప్రస్తుతం వివాహ వ్యవస్థలో డబ్బు, ఆస్తులకే అధిక ప్రాధాన్యం పెరిగి పోయిందని, దీనివల్ల మంచి కుటుంబాలు, మంచి వ్యక్తులు నిర్లక్ష్యానికి గురవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కమ్యూనిటీలోని ప్రతి కుటుంబాన్ని సమానంగా చూడాలని, మానవీయ విలువలకు ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

### "డబ్బు కాదు... మనిషి విలువ ముఖ్యం"

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ వీడియోపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఆమె ఆవేదనను సమర్థిస్తుండగా, మరికొందరు ప్రతి కుటుంబానికి తమ అభిరుచులు, ప్రమాణాలు ఉండొచ్చని అభిప్రాయపడుతున్నారు. అయితే, వివాహాల్లో ఆస్తికంటే వ్యక్తిత్వం, పరస్పర గౌరవం, కుటుంబ విలువలకు ప్రాధాన్యం ఇవ్వాలనే చర్చకు ఈ వీడియో మరోసారి తెరలేపింది.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో, నిరసన

జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 23:

దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థులపై లాఠీ చార్జ్ చేయటం అమానుషమని, అంతేకాక లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం భారీ రాస్తారోకో నిర్వహించి, నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రధాన రహదారిపై కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి చండ్రుగొండ క్రాస్ రోడ్డు వరకు శాంతియుత ర్యాలీ, అనంతరం ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోతు మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి తమ అభిప్రాయాన్ని శాంతియుతంగా వ్యక్తపరచే రాజ్యాంగ బద్ధమైన హక్కు ఉందన్నారు. ఆ హక్కును అణచివేసే విధంగా ఢిల్లీలో విద్యార్థు లపై లాఠీచార్జ్ చేయడం, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన వ్యక్తం చేసిన రాహుల్ గాంధీని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా జూలూరుపాడులో చేపట్టిన శాంతియుత నిరసన కార్య క్రమాన్ని పోలీసులు అడ్డుకోవడాన్ని కూడా ఆయన ఖండించారు. విద్యార్థులు, యువత హక్కుల కోసం, వారి న్యాయమైన సమస్యల



పరిష్కారం కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ పోరాటాన్ని రాజ్యాంగ బద్ధమైన మార్గంలో కొనసాగించటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, సర్పంచులు బాదావత్ రాంబాబు, బానోతు కృష్ణ, ప్రసాద్, భూక్యా చంద్రబాబు, నరసింహారావు, ఉప సర్పంచ్ తోట రామారావు, నాయకులు మల్లెల నాగేశ్వరరావు, దుద్దుకూరు మధుసూదన్ రావు, చౌడం నరసింహా రావు, రామిశెట్టి రాంబాబు, సపావట్ నరేష్, గుగులోతు రాందాస్, బోడా భీమా రావు, వేల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు, మోదుగు రామకృష్ణ, లకావత్ లచ్చు నాయక్, లేళ్ళ గోపాలరెడ్డి, రామిశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలి

**అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులుకు**

**నిధులు కేటాయించండి**

**డిప్యూటీ సీఎం కి వినతిపత్రం అందించిన మేయర్**

**కొత్తగూడెం కార్పొరేషన్, జూలై 23 ప్రభాతవార్త:** కార్పొరేషన్ అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుకు గురువారం కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొత్తగూడెం పర్యటనకు వచ్చిన సందర్భంగా మేయర్ ఆయనను కలిశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లా డుతూ.. నూతనంగా ఏర్పాటైన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించాల్సి న అవసరం ఉందన్నారు. నగరవ్యాప్తంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యుజిడి) వ్యవస్థ నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని కోరారు. పట్టణంలో పెరిగిన రవాణా అవసరాలకు అనుగుణంగా రోడ్ల విస్తరణతో పాటు రోడ్డు మౌలిక వసతుల అభివృద్ధికి ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి పనుల ద్వారానే నగర ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని తెలిపారు. కార్పొరేషన్ ఆరంభ దశలో ఉన్నందున ప్రత్యేక దృష్టి సారించి నిధుల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. మేయర్ అందించిన వినతిపత్రంపై ఉపముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, పనుల నిర్వాహణకు తగిన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు. మేయర్ వెంట సిపిఐ నాయకులు కార్పొరేటర్లు ఎండియాసు బోయిన విజయకుమార్, గుర్రం వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



# కరకవాగులో భూ రీసర్వే పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అంకిత్

**పాల్వంచ,జూలై 23,ప్రభాత వార్త:**

పాల్వంచ మండలం కరకవాగు గ్రామంలో కొనసాగుతున్న భూ రీసర్వే పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే నంబర్ 727లో జరుగుతున్న రీసర్వే పురోగతి,భూముల హద్దుల నిర్ధారణ విధానం,పనుల నాణ్యతపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.అధికారులు కలెక్టర్‌కు వివరాలు అందిస్తూ ప్రస్తుతం ప్రతిరోజూ 42 నుంచి 50 ఎకరాల వరకు భూములకు రీసర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు.ఇప్పటివరకు 580 ఎకరాల్లో రీసర్వే పూర్తిచేయగా, మరో 705 ఎకరాల్లో పనులు చేపట్టాల్సి ఉందని వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ భూ రీసర్వే పనులను మరింత వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.సర్వే ప్రక్రియలో ఖచ్చితత్వం, పారదర్శకత, నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ప్రతి భూమి హద్దును సంబంధిత రైతుల సమక్షంలోనే గుర్తించి,ఎలాంటి వివాదాలకు తావులేకుండా రీసర్వే నిర్వహించాలని స్పష్టం చేశారు. అనంతరం రైతులతో మాట్లాడిన కలెక్టర్,భూ రీసర్వే కార్యక్రమం రైతుల ప్రయోజనాల కోసమే ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు. అధికారులు నిర్వహించే సర్వేకు రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.తమ భూములకు సంబంధించిన పట్టాదారు పాస్‌బుక్‌లు,రిజిస్ట్రేషన్ పత్రాలు తదితర ఆధారాలను



అధికారులకు అందించాలని సూచించారు.హద్దుల నిర్ధారణ సమయంలో రైతులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని తెలిపారు. భూ రీసర్వే పూర్తయితే భూముల హద్దులపై స్పష్టత ఏర్పడి,భూ వివాదాలు తగ్గడంతో పాటు భూ రికార్డులు మరింత పారదర్శకంగా మారుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకొని అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసీల్దార్ ధారా ప్రసాద్,సర్వేయర్లు,సంబంధిత శాఖల అధికారులు,రైతులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు అండగా కుట్టు మిషన్లు,విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

**పాల్వంచ,జూలై 23,ప్రభాత వార్త:**





మహిళల ఆర్థిక స్వావలంబనతో పాటు బాలికల విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పాల్వంచ పట్టణంలోని 42వ డివిజన్‌లో మహిళలకు టైలరింగ్ యూనిట్లు, విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా మహిళా,శిశు సంక్షేమ అధికారిణి జే.స్వర్ణలత లెనీనా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరూ అహర్నిశలు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.పాఠశాలలకు వెళ్లడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాలికలకు సైకిళ్లు అందించడం ద్వారా వారి విద్యకు ప్రోత్సాహం లభిస్తుందని,మహిళలకు టైలరింగ్ యూనిట్లు అందించడం ద్వారా ఆర్థిక స్వావలంబన పెరుగుతుందని తెలిపారు.మహిళా సాధికారత కేంద్రం ద్వారా గ్రామీణ,పట్టణ ప్రాంత మహిళలకు ఆర్థిక పురోగతి,స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. అలాగే జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై మహిళలకు మరింత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ కార్పొరేటర్ డి.మణి,మహిళా సాధికారత కోఆర్డినేటర్ సంతోష్ రూప,సిబ్బంది సౌజన్య,జహీదా, డివిజన్ నాయకులు,స్థానిక మహిళలు,విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత మీద కేసులు పెట్టొద్దు

## జిల్లా న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి మహేష్



**కొత్తగూడెం టౌన్, జూలై 23 ప్రభాతవార్త:** ఢిల్లీలో నీట్ విద్యార్థుల పై పోలీస్ చర్యను ఖండిస్తూ న్యాయవాదులు గురువారం సంఘా కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు కిరణ్కుమార్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసమవేశంలో సభ్యులు ముక్తకంఠంతో పోలీసుల చర్యను ఖండిస్తూ నల్ల బ్యాడ్జిలతో పోస్టాఫీసు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలపాలని సమావేశంలో తీర్మానించారు. అనంతరం ర్యాలిగా పోస్టాఫీసు అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని నిరసన తెలియజేసారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి మహేష్ గడిపెల్లి మాట్లాడుతు... ఢిల్లీలో నీట్ విద్యార్థులపై పోలీస్ చర్యను ఖండిచారు.నీట్ ప్రశ్నపత్రాల లీకేజీకి నిరసనగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసుల లాటిచార్జ్ దారుణమన్నారు. ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేసారూ. ఈసమవేశంలో ఐఎల్యూ, ఐఏఎల్, ఐఎల్పిఎ సభ్యులు జేబిపి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కామేష్, న్యాయవాదులు శివరామ్ ప్రసాద్, రమేష్ కుమార్ మక్కాడ్, కె. పుల్లయ్య, ఉపేందర్,ఆర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుపై సిపిఐ విస్తృత ప్రచారం

## ఎస్ఐఆర్ ప్రక్రియపై గడపగడపకూ అవగాహన




**కొత్తగూడెం టౌన్, జూలై 23 ప్రభాతవార్త:** ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రజల్లో అవగాహన పెంచేం దుకు సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో విస్తృత ప్రచార కార్యక్రమం చేపట్టి నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ప్రధాన బస్తీలు, గ్రామాల్లో ఐదు ప్రచార ఆటోల ద్వారా ఈ మైకు ప్రచారాన్ని రెండో రోజైన గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, ఓటర్ల నమోదు ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో హక్కును కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఎన్యుమరేషన్ ఫారాలను సరైన వివరాలతో నింపి తిరిగి ఎన్నికల అధికారులకు అందించే బాధ్యతను ప్రతి పౌరుడు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఫారాలను సరిగా సమర్పించ కుంటే ఎదురయ్యే నష్టాలను, ప్రక్రియ షెడ్యూల్ విశేషాలను మైకుల ద్వారా వీధి వీధినా ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు. ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యంగా పార్టీ పనిచేస్తుందన్నారు. స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రాతినిధ్యంలో నియోజకవర్గంలో అన్ని రంగాల్లోనూ శీఘ్రగతిన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్లు, డ్రెయిన్లు, వంతెనల నిర్మాణం, సంక్షేమ పథకాలు, నిధుల సేకరణ ద్వారా నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి జరుగుతోందన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

# మేడికుంట చెరువు అభివృద్ధి పనులు ప్రారంభం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 23:**



మండల పరిధిలోని గుండెపుడి గ్రామ పంచాయతీ మేడికుంట చెరువు అభివృద్ధి పనులను గురువారం ప్రారంభించారు. గత ఏడాది వర్షాకాలం సీజన్లో చెరువు కట్ట దెబ్బ తినటంతో చెరువును అభివృద్ధి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు దుద్దుకూరు సుమంత్ స్థానిక శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే అప్పట్లోనే చెరువు అభివృద్ధి కోసం ఎస్టిమేట్లు తయారు చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా మొదటి విడతగా బండ్ జంగిల్ క్లీన్ పనుల కోసం నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు గురువారం ఇరిగేషన్ డిఈ కిషోర్, ఏఈ మణిదీప్, క్వాలిటీ కంట్రోల్ డిఈ రమేష్, పంచాయతీ సెక్రటరీ రవి, కాంగ్రెస్ నాయకులు దుద్దుకూరు సుమంత్, గ్రామస్తులు కాళ్ళూరు వెంకటేశ్వరరావు, గాదె కృష్ణయ్య, భూక్యా నర్సింహారావు, గోగుల వెంకటేశ్వర్లు, ముక్తి లక్ష్మి, జవ్వాది వీరయ్య, చిలుకూరి శ్రీను, కంచర్ల సూరిబాబు, జవ్వాది శ్రీను, ముక్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై భద్రతకు వాహన తనిఖీలు

## వాహనదారులు సరైన పత్రాలను కలిగి ఉండాలి

## నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు

## సబ్ ఇన్స్పెక్టర్ విజయసింహారెడ్డి

**అన్నపురెడ్డిపల్లి, జులై 23 (ప్రభాతవార్త):** రోడ్లపై భద్రత లక్ష్యంగా పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్(ఎస్పీ) రోహిత్ రాజ్ ఆదేశాలతో అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్హెచ్ఓ) విజయసింహారెడ్డి. మండలంలోని ఎర్రగుంట గ్రామంలో నేషనల్ హైవే పై వాహనాల తనిఖీలు గురువారం నిర్వహించారు. ఖచ్చితమైన నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలు. హెల్మెంట్. డ్రైవింగ్ లైసెన్సులు లేని వాహన చోదకులను గుర్తించి. మోటార్ వాహనాల చట్టం ప్రకారం చాలానాలు విధించారు. వాహనచోదకులు డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెంట్, ఆర్సి, ఇన్సూరెన్స్, పొల్యూషన్ పత్రాలు కలిగి ఉండాలని. రోడ్డు ప్రమాదాల నివారణకు మద్యం సేవించి వాహనాలు నడపరాదని.సబ్ ఇన్స్పెక్టర్ విజయసింహారెడ్డి హెచ్చరించారు. ట్రాఫిక్ రూల్స్ ను ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని. రోడ్లపై భద్రత నియమాలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు.వాహానాలతనిఖీల్లో ఎస్సై విజయసింహారెడ్డి, పోలీసు కానిస్టేబుల్ లు సురేష్, కృష్ణరావు, డబ్ల్యూపిసి రమాదేవి, హోంగార్డు బాలాజీ ఉన్నారు.



# జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో ప్రత్యేక నాకాబందీ

## అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ, నేరాల నివారణ, రోడ్డు భద్రతే లక్ష్యం

## విస్తృత తనిఖీలు నిర్వహించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు





**కొత్తగూడెం క్రైమ్, జూలై 23 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం 08 గంటల నుండి 10 గంటల వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏకకాలంలో ప్రత్యేక నాకాబందీ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ప్రతిష్టమైన ప్రణాళికతో వాహన తనిఖీలు,డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు, పాత నేరస్తులను కనుగొనడానికి ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా తనిఖీలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టడం,రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను చేపట్టడం,పాత నేరస్తులను కనిపెట్టే విధంగా ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా ప్రతి ఒక్కరి వేలిముద్రలను తనిఖీలు చేయడం జరిగిందని అన్నారు జిల్లా వ్యాప్తంగా అన్ని సబ్ డివిజన్ల పరిధిలోని ప్రధాన కూడళ్లు, జాతీయ రహదారులు, ముఖ్య రహదారులు, గ్రామాల్లో ఈ నాకాబందీ నిర్వహించ బడిందన్నారు. ఈ ప్రత్యేక తనిఖీలలో మొత్తం 3714 వాహనాలను తనిఖీ చేశారు. వీటిలో 2384 ద్విచక్ర వాహనాలు, 987 నాలుగు చక్రాల వాహనాలు, 434 లారీలు ఉన్నాయి. తనిఖీల సందర్భంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 510 మంది, నిబంధనలకు విరుద్ధంగా మార్పులు చేసిన లేదా నంబర్ ప్లేట్ లేని 308 వాహనాలు, హెల్మెట్ ధరించని 524 మంది, సీటు బెల్ట్ ధరించని 106 మంది, మైనర్లు నడిపిన 14 వాహనాలు, అక్రమంగా సైలెన్సర్ మార్పులు చేసిన 4 వాహనాలను గుర్తించారు. ఈ తనిఖీల్లో 07 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసినట్లు వెల్లడించారు. అలాగే 15 అనుమతి లేని వాహనాలను స్వాధీనం చేసుకోగా, తనిఖీల్లో చోరీకి గురైన ద్విచక్ర వాహనాని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా 7 ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగింది. నిబంధనలు ఉల్లంఘించిన వారి వాహనాలపై 764 స్పాట్ చల్లనలను విధించగా, 1567 వాహనాల నుండి జరిమానా వసూలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ మాట్లాడుతూ ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్, సీటుబెల్ట్ ధరించాలని, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్‌తోనే వాహనాలు నడపాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హెచ్చరించారు. జిల్లాలో నేరాల నియంత్రణ, ప్రజల భద్రత కోసం ఇటువంటి ప్రత్యేక నాకాబందీ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. అలాగే అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా అసాంఘిక కార్యకలాపాల గురించి సమాచారం తెలిసిన వెంటనే సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వ పతనం తప్పదు

## చదువులను నాశనం చేస్తున్న పాలకులు

## ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్





**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 23 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని, విద్యార్థుల సమస్యలను పరిష్క రించడంలో విఫలమైందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ విమర్శించారు. విద్యార్థుల హక్కులను కాలరాస్తూ, ప్రభుత్వ విద్యను బలహీనపరిచే విధానాలను కొనసాగిస్తే విద్యార్థుల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని, "విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వ పతనం తప్పదు" అని హెచ్చ రించారు. విద్యారంగ సమస్యల సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి విజయవంతమైంది. వేలాదిమంది విద్యార్థులు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఒకానొక దశలు కలెక్టరేట్ ముక్క ద్వారా గేటును తోసుకుంటూ లోపలికి ప్రవేశించేందుకు ప్రయత్నించిన విద్యార్థులను పోలీసులు అడ్డుకున్నారు దీంతో ఏఐఎస్ఎఫ్ జండాలు పట్టుకొని పలువురు విద్యార్థులు గేట్లు ఎక్కి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వరక అజిత్ మాట్లాడుతూ... ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ అందక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు చదువులకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ రోజురోజుకూ సంక్షోభంలోకి నెట్టబడుతోందని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు, అధ్యాపకుల కొరత, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల లేమి కారణంగా నాణ్యమైన విద్య దూరమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి వెంటనే పూర్తి స్థాయి విద్యాశాఖ మంత్రిని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యా రంగానికి దిశానిర్దేశం చేసే నాయకత్వం లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా దోపిడీ చేస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలోఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శులు ఇనపల్లి పవన్ సాయి, గుండల సుజన్, మాణిక్యాల వినయ్, గుగులోత్ వంశీ, జిల్లా ఉపాధ్యక్షులు అక్కినపల్లి నాగేంద్రబాబు, కొరిమీ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 27, 28 తేదీలు హనుమకొండలో ఎంపికలు

**కొత్తగూడెం టౌన్, జూలై 23 ప్రభాతవార్త:** ఈనెల 27 28 తేదీలలో హనుమకొండ లోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో రీజినల్ స్పోర్ట్స్ హాస్టల్ నందు రెజ్లింగ్ హాస్టల్ లో బాలుర ప్రవేశాలకు స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలోఎంపికలను నిర్వహించనున్నారని జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాశీ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. 14 సంవత్సరముల నుండి 16 సంవత్సరముల లోపు బాలురు ఈ ఎంపిక పోటీలకు అర్హులని ఈ ఎంపికలు బాలురకు మాత్రమే జరుగునని ఆసక్తి ఉన్న బాలురు బర్త్ సర్టిఫికెట్, స్టడీ సర్టిఫికెట్, 10తరగతి మెమో, ఒరిజినల్ ఆధార్ కార్డ్, 10 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకొని ఎంపికలకు హాజరు కాగలరని ఒక ప్రకటనలో తెలిపారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# పలు టీవీవీపీ ఆసుపత్రులకు కొత్త మెడికల్ సూపరింటెండెంట్లు

## సీనియారిటీ ప్రాతిపదికన ముగ్గురు రెగ్యులర్ వైద్యుల నియామకం

## జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు

**కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 23 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) పరిధిలోని ఆసుపత్రుల్లో పరిపాలనా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి జిల్లా కలెక్టర్ అంకిత్ సీనియారిటీ ప్రాతిపదికన ముగ్గురు రెగ్యులర్ వైద్యులను మెడికల్ సూపరింటెండెంట్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల నిర్వహించిన వైద్యుల రీడిప్లాయ్‌మెంట్ ప్రక్రియలో పలువురు రెగ్యులర్ వైద్యులు పాల్వంచ, ఇల్లందు, బూర్గంపాడు ఆసుపత్రులకు నియమితులయ్యారు. దీంతో ఆయా ఆసుపత్రుల్లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న సీనియర్ రెగ్యులర్ వైద్యులను సీనియారిటీ ప్రాతిపదికన మెడికల్ సూపరింటెండెంట్లుగా నియమించారు. డాక్టర్ ఎం. ముక్కంటేశ్వరరావు (సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ (పీడియాట్రిక్స్) –,కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ,పాల్వంచ), డాక్టర్ చంద్రశేఖర్ (సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ (ఆర్థోపెడిక్స్) – ఏరియా ఆసుపత్రి యెల్లందు), డాక్టర్ జి. ప్రసాద్ (సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (అనస్థీషియా) – కమ్యూనిటీ హెల్త్ సెంటర్, బూర్గంపాడు)లను నియమించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ (డీసీహెచ్ఎస్) డా. జి. రవి బాబు మాట్లాడుతూ... "అనుభవజ్ఞులైన రెగ్యులర్ వైద్యులకు పరిపాలనా బాధ్యతలు అప్పగించడం ద్వారా ఆసుపత్రుల నిర్వహణ మరింత సమర్థవంతంగా సాగడంతో పాటు, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరింత మెరుగ్గా అందుతాయి. ప్రజాకేంద్రిత వైద్య సేవలే మా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. నూతనంగా నియమితులైన మెడికల్ సూపరింటెండెంట్లకు అభినందనలు తెలియజేస్తూ, ఆయా ఆసుపత్రుల వైద్యులు, నర్సింగ్ సిబ్బంది మరియు ఇతర ఉద్యోగులు పూర్తి సహకారం అందించి ఆసుపత్రుల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

# ఎడ్యుకేషనల్ సొసైటీ ఉద్యోగులకు కూడా రూ. కోటి ప్రమాద బీమా

**కొత్తగూడెం, జూలై 23 ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ పరిధిలోని సింగరేణి ఎడికేషనల్ సొసైటీలో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా కార్పొరేట్ సాలరీ అకౌంట్ ద్వారా అందించే రూ.1 కోటి ప్రమాద బీమా (యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ కవర్) వర్తించేలా సంబంధిత బ్యాంకులు అంగీకరించినట్లు ఏఐటీయూసీ సింగరేణి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.వారు మాట్లాడుతూ, కార్పొరేట్ సాలరీ అకౌంట్ కలిగిన ఉద్యోగి ప్రమాదవశాత్తు మరణించిన పక్షంలో సంబంధిత నిబంధనల ప్రకారం అతని కుటుంబానికి రూ.1 కోటి ప్రమాద బీమా ప్రయోజనం అందే విధంగా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ నిర్ణయం సింగరేణి స్కూల్ ఎడికేషనల్ సొసైటీలో ఉద్యోగులకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు వారి కుటుంబాలకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు.అదేవిధంగా, సింగరేణి సూపర్ బజార్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా ఇదే తరహా రూ.1 కోటి ప్రమాద బీమా సౌకర్యం వర్తించేలా గుర్తింపు సంఘం ఏఐటీయూసీ యాజమాన్యం మరియు సంబంధిత బ్యాంకులతో చర్చలు జరుపుతూ నిరంతరం కృషి చేస్తోందని వెల్లడించారు.సింగరేణి సంస్థ పరిధిలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి సమాన సంక్షేమ సౌకర్యాలు, భద్రతా పరిరక్షణ మరియు ఆర్థిక రక్షణ కల్పించడమే ఏఐటీయూసీ లక్ష్యమని వారు స్పష్టం చేశారు. ఉద్యోగుల హక్కులు, భద్రత, సంక్షేమం కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.



# పచ్చదనం పరిశుభ్రత పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**శ్రీ చైతన్య విద్యాసంస్థల**

**డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య**




ఖమ్మం విద్యా విభాగం జూలై 23, ప్రభాత వార్త:
స్థానిక మమత రోడ్డు లోని శ్రీ చైతన్య ఒలింపియాడ్ పాఠశాలలో హరితోదయ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మొక్కలను నాటారు. అనంతరం విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్య మొక్కలు నాటిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. అడవులు తోటలు జంతు జాలంకు ఆవాసాలను అందిస్తాయి, జీవవైవిద్యానికి మద్దతునిస్తాయని, పర్యావరణ సమతుల్యతను కాపాడుతాయనీ, ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి దాని సంరక్షి ంచే బాధ్యత తీసుకున్నప్పుడు వాటి ద్వారా వచ్చే ఫలితాలు అద్భుతంగ ఉంటాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మొక్కల పెంపకం కార్యక్రమం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని పాఠశాలల డీ . జీ. యం. చేతన్ మాధుర్ తెలిపారు. కాలుష్య నివారణ రైతులను వినియోగించాలని ఆయన సూచించారు. ధ్వని కాలుష్యం వాహన కాలుష్యం తగ్గించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని ఆయన విద్యార్థులకు సూదించారు. ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన స్వచ్ఛభారతను తమ విద్యాసంస్థలలో అనుసరిస్తున్నట్లు వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల ప్రిన్సిపాల్ టీ.యల్ యన్.శర్మ, వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి, హరనాద్ రెడ్డి, పృధ్వి, ఎ.ఎస్.ఎన్ మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ లీక్‌లపై పీడీఎస్‌యూ వినూత్న నిరసన




ఖమ్మం విద్యా విభాగం జూలై 23, ప్రభాత వార్త:
నీట్ పేపర్ లీకేజీ ఘటనపై ప్రశ్నిస్తున్న విద్యార్థుల గొంతుకలను అణచివేస్తూ, ప్రజాస్వామ్యాన్ని ఉక్కుపాదంతో తొక్కుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్ వెంకటేష్ లు దేశ ప్రజలకు పిలుపునిచ్చింది. నీట్ పేపర్ లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన కేంద్ర ప్రభుత్వం, శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జీలు, టియర్ గ్యాస్ ప్రయోగించడం, నిర్బంధ చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని కేంద్ర ప్రభుత్వం పైన వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఖమ్మం నూతన మున్సిపాలిటీ వద్ద పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రశ్నించే గొంతుకలను ఉరివేస్తున్న బీజేపీ ప్రభుత్వంఅనే సందేశంతో, నీట్ పేపర్ లీకేజీల కారణంగా విద్యార్థుల భవిష్యత్తు ఉరిలో వేలాడుతున్నట్లుగా, అలాగే నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జీలు జరుగుతున్న దృశ్యాలను ప్రతిబింబించే ప్రదర్శన నిర్వహించారు. ఈ నిరసన ద్వారా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కళ్లకు విద్యార్థుల ఆవేదన కనిపించేలా తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, వెంకటేష్ లు మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం పదేళ్ల పాలనలో నీట్ పరీక్షకు సంబంధించిన పేపర్ లీకేజీలు మూడుసార్లు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. ఈ ఘటనలకు బాధ్యులైన వారిలో బీజేపీతో సంబంధాలున్న వ్యక్తులు ఉన్నారనే ఆరోపణలు వచ్చినప్పటికీ, వారిని కాపాడేందుకే కేంద్ర ప్రభుత్వం అసలు దోషులపై కఠిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. అందుకే లీకేజీ అంశాన్ని పక్కదారి పట్టించేందుకు విద్యార్థులపై లాఠీచార్జీలు, టియర్ గ్యాస్ దాడులు చేస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా, శాంతియుతంగా తమ హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులను కొందరు బీజేపీ మద్దతుదారులు సామాజిక మాధ్యమాల్లో దేశద్రోహులు అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇది విద్యార్థి ఉద్యమాన్ని అణచివేసే ప్రయత్నమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు శశి, సహాయ కార్యదర్శి యశ్వంత్, కోశాధికారి తిమ్మిడి రఘు, జిల్లా నాయకులు సురేష్, మురళి, పెరలా వెంకటేష్, శుశాంత్, పృథ్వి, విష్ణును ప్రియాంక నవ్య, స్పందన కావ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారతీయ మజ్దూర్ సంగ్ 72వ ఆవిర్భావ దినోత్సవం

**బి ఎం ఎస్ ఖమ్మం జిల్లా శాఖ**

**జిల్లా కన్వీనర్ యార్లగడ్డ**

**రాఘవరావు చేతుల మీదుగా**

**నూతన బి ఎం ఎస్ ధ్వజా విష్కరణ**



గాంధీచక్ ప్రభాతవార్త జూలై 23.
భారతదేశంలో అతిపెద్ద కార్మిక సంఘమైన భారతీయ మజ్దూర్ (బీఎంఎస్) 72 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నాడు ఖమ్మం నగరంలోని మయూరి సెంటర్ సమీపంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎంఎస్ ఖమ్మం జిల్లా కన్వీనర్ యార్లగడ్డ రాఘవరావు నూతన భారతీయ మజ్దూర్ సంఘ ద్వాజాన్ని ఆవిష్కరించి, ధ్వజరోహణ నిర్వహించారు. అనంతరం జాతీయగీతం ఆలపించి, భారత్ మాతాకు వందనం చేసి, కార్మికల సంక్షేమం కోసం మరింత అంకిత భావంతో పని చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా రాఘవరావు మాట్లాడుతూ 1955 జూలై 23 న స్థాపించబడిన భారతీయ మజ్దూర్ సంఘ, గత 72 సంవత్సరాలుగా రాజకీయాలకు అతీతంగా దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కార్మికుల హక్కుల పరిరక్షణ, సామాజిక భద్రత, గౌరవప్రదమైన జీవనోపాధి, పారిశ్రామిక సామరస్యం కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలియజేశారు. దేశ హితం శ్రామిక హితం పరిశ్రమహితం. అనే మహోన్నత సిద్ధాంతాన్ని ఆచరిస్తూ బిఎంఎస్ దేశవ్యాప్తంగా కోట్లాదిమంది కార్మికులకు అండగా నిలిచిందన్నారు. సంఘటిత, అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి చట్టబద్ధమైన పరిష్కారాల కోసం పోరాడుతూ అనేక విజయాలు సాధించిందని పేర్కొన్నారు. మారుతున్న పారిశ్రామిక, సాంకేతిక పరిస్థితులకు అనుగుణంగా దిగు కార్మికులకు, కాంట్రాక్టు కార్మికులకు, అసంఘటిత రంగ కార్మికులు, మహిళా కార్మికుల సంక్షేమం పై బి ఎం ఎస్ దృష్టి సారించిందని తెలిపారు. ప్రతి కార్మికుడి సామాజిక భద్రత, న్యాయమైన వేతనం, సురక్షి తమైన పని వాతావరణం, గౌరవప్రదమైన జీవితం కల్పించడమే బిఎంఎస్ ప్రధాన లక్ష్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ జిల్లా సభ్యులు నారాయణ, వేణుగోపాల్, గౌతం, దేవేందర్, సునీల్, లక్ష్మణ్ బి ఎమ్మెస్ కార్యకర్తలు వివిధ అనుబంధ కార్మిక సంఘాల ప్రతినిధులు, సభ్యులు, మరియు శ్రేయోభిలాషులు హాజరై 72 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకొన్నారు.




# 22 గ్రాముల గంజాయి పట్టివేత

**- అదుపులో ఇద్దరు నిందితులు**

**ఇన్స్పెక్టర్ మోహన్ బాబు**

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.
ఖమ్మం నగరంలో గంజాయి తో పట్టుబడిన ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకునట్లు ఇన్స్పెక్టర్ మోహన్ బాబు తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు మరియు వినియోగాన్ని అరికట్టడంలో భాగంగా ఖమ్మం త్రీ టౌన్ పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో గురువారం ఖమ్మం నగరంలోని ప్రకాష్ నగర్ పరిధిలో గల పుచ్చకాయల కృష్ణయ్య వెంచర్ సమీప ప్రాంతంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి అనుమానాస్పదంగా ప్రవర్తిస్తూ అక్కడి నుంచి పారిపోవడానికి ప్రయత్నించారని, వెంటనే అప్రమత్తమైన పోలీసు సిబ్బంది వారిని వెంబడించి అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. అనంతరం వారిని విచారించి, తనిఖీ చేయగా వారి వద్ద గంజాయి ఉన్నట్లు గుర్తించారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తుల . బాసెట్టి పవన్ కుమార్, వయస్సు 26 సంవత్సరాలు, నివాసం: శ్రీనివాస్‌నగర్, ఖమ్మం, దేవత్ అరవింద్, వయస్సు 23 సంవత్సరాలు, నివాసం: జహీరాపుర తండా, ఖమ్మం. నిందితుల వద్ద నుంచి పోలీసులు మొత్తం 22 గ్రాముల గంజాయి, రెండు మొబైల్ ఫోన్లు, గంజాయి రవాణాకు ఉపయోగించినట్లు అనుమానిస్తున్న హీరో మాస్ట్రో ఎడ్జ్ స్కూటీ, రిజిస్ట్రేషన్ నంబర్ గిళీ 04 నీదీ 3200ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల ప్రాథమిక విచారణలో నిందితులు తమ వద్ద లభించిన గంజాయిని బండి ప్రవీణ్ అనే వ్యక్తి నుంచి తీసుకున్నట్లు వెల్లడించినట్లు తెలిసింది. గంజాయి సరఫరా చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి ప్రవీణ్ ప్రస్తుతం పరారీలో ఉండగా, అతడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించి నిందితులపై విదీశిళీ చట్టంలోని సంబంధిత సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తెలిపారు. గంజాయి ఎక్కడి నుంచి సరఫరా చేయబడింది, నిందితులు ఎవరెవరితో సంబంధాలు కలిగి ఉన్నారు, గతంలో మరెవరికైనా గంజాయి విక్రయించారా, ఈ వ్యవహారంలో ఇంకా ఎవరైనా ప్రమేయం ఉందా అనే కోణాల్లో పోలీసులు సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్లలోని కాల్ డేటా, పరిచయాలు, సందేశాలు, ఆర్థిక లావాదేవీలు మరియు ఇతర డిజిటల్ ఆధారాలను పరిశీలిస్తూ గంజాయి సరఫరా వ్యవస్థకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్నట్లు వివరించారు. ఖమ్మం నగరంలో గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలు, కొనుగోలు, వినియోగంపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు. మాదకద్రవ్యాల సరఫరా లేదా వినియోగంలో ఎవరు పాల్గొన్నా వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు బానిసై తమ ఆరోగ్యం, విద్య, ఉద్యోగం మరియు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పోలీసులు సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, స్నేహాలు మరియు రోజువారీ కార్యకలాపాలను గమనించాలని విజ్ఞప్తి చేశారు. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100/112 కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఖమ్మం పోలీసులు తెలిపారు.



# రెమిడీయేషన్ శిక్షణతో విద్యార్థుల అభ్యాసంలో గుణాత్మక మార్పు సాధించాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి**

**అశ్వాపురం,ప్రభాతవార్త, జులై 23:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 3 రోజుల ఇన్‌సర్వీస్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్లో భాగంగా అశ్వాపురం మండలం జడ్పీహెచ్ఎస్ మిట్టగూడం పాఠశాలలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారిణి వాసంతి మరియు ఏఎంఓ మాధవరావు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులను ఉద్దేశించి డీఈవో వాసంతి మాట్లాడుతూ, ప్రాథమిక స్థాయిలో చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలలో వెనుకబడిన విద్యార్థులను అభ్యాసంలో ముందుకు తీసుకురావడంలో రెమిడీయేషన్ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరచాలని సూచించారు. విద్యార్థులు 80 శాతం బెంచ్‌మార్క్‌ను అధిగమించేలా ప్రణాళికాబద్ధంగా బోధన



చేపట్టాలని, నైపుణ్యాభివృద్ధి శిక్షణలను సద్వినియోగం చేసుకుంటే మెరుగైన విద్యా ఫలితాలు సాధించవచ్చని ఆమె పేర్కొన్నారు. ఉపాధ్యాయుల కృషితోనే విద్యార్థుల్లో ప్రాథమిక అభ్యాస నైపుణ్యాలు బలోపేతం అవుతాయని, నాణ్యమైన విద్య అందించడంలో ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల విద్యాధికారి వి. వీరస్వామి, రిసోర్స్ పర్సన్లు (ఆర్‌పీలు) మరియు మండలంలోని పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మణుగూరులో ఓటర్ల ప్రత్యేక సవరణ శిబిరాలు

**మణుగూరు తహసీల్దార్ నరేష్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్**

**మణుగూరు, ప్రభాతవార్త, జులై 23:**
భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా మణు గూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు, మణుగూరు మున్సిపల్ పరిధిలో రెండు రోజుల పాటు ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు మండల తహసీల్దార్, ఏఈఆర్ఓ అద్దంకి నరేష్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్లు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక శిబిరాలు ఉదయం 8:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు అందుబాటులో ఉంటాయని వారు పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఏరియా ఓటర్ల కోసం



మార్కెట్ యార్డ్ వద్ద, పీవీ కాలనీ, కూనవరం ఏరియా ఓటర్ల కోసం సీ ఈ ఆర్ క్లబ్ వ్దమండల పరిధిలోని అర్హులైన ఓటర్లందరూ తమ సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఈ శిబిరాలకు హాజరై, ఎన్యుమరేషన్, ఆన్‌లైన్ ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని అధికారులు సూచించారు. అర్హులైన ఓటర్లందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## శిక్షణా తరగతులను పరిశీలించిన డిఇఓ వాసంతి

**పినపాక,ప్రభాత వార్త,జులై 23**



మండల కేంద్రం పినపాకలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మూడు రోజుల సమగ్ర ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) వాసంతి పరిశీలించారు. శిక్షణ నిర్వ హణ, బోధనా విధానాలు, ఉపాధ్యా యుల భాగస్వామ్యంపై శిక్షణ గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదలకు శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో మండల విద్యా అధికారి కె నాగయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మణుగూరులో నేడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటన

**పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 22:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క శుక్రవారం మణుగూరులో పర్యటించనున్నారని, ఈ కార్యక్రమాలను పినపాక నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం పిలుపునిచ్చారు. పర్యటనలో భాగంగా బీటీపీఎస్‌లో టీజీ జెన్‌కో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డీఏవీ పబ్లిక్ స్కూల్‌ను ఉప ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా లో ఓపెన్‌కాస్ట్, అండర్‌గ్రౌండ్ గనులను పరిశీలించి, బొగ్గు ఉత్పత్తి, నాణ్యత, భవిష్యత్ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని వివరించారు. పినపాక నియోజకవర్గ అభివృద్ధికి కీలకమైన ఈ పర్యటనలో ప్రజాప్రతినిధులు, సింగరేణి కార్మికులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## ఉప ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి

**కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పేరం వెంకటేశ్వర్లు**

**పినపాక,ప్రభాతవార్త,జూలై 23.** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేడు మణుగూరులో చేపట్టనున్న పర్యటనను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పేరం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం పాఠశాల ప్రారంభోత్సవంతో పాటు సింగరేణి గనుల పర్యటన నేపథ్యంలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అయన కోరారు.

## గ్రామపంచాయతీని పరిశీలించిన డిపిఓ

**పినపాక,ప్రభాతవార్త,జూలై 23.** మండల పరిధిలోని ఇ బయ్యారం



గ్రామపంచాయతీని జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) అనూష, రాష్ట్ర డిప్యూటీ కమిషనర్ జాన్ వెస్లీ గురువారం పరిశీలించారు. గ్రామంలో చేపట్టిన పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, పచ్చదనం, గ్రామాభివృద్ధి పనులు, పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. ప్రభుత్వ నిధులను పారదర్శకంగా వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సర్పంచి చంద్రరావు, సెక్రటరీ సంధ్యకు సూచించారు. కార్యక్రమంలో డిఎల్పిఓ సుధీర్ కుమార్, ఎంపీడీవో సంకీర్త్, ఎంపీఓ శ్రీనివాస్, సెక్రటరీలు ఖాజా హుస్సేన్, తరుణ్, ఉప సర్పంచ్ గంగిరెడ్డి సందీప్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీఎస్పీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నాకాబంది



**అశ్వాపురం,ప్రభాతవార్త, జూలై 23:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు అశ్వాపురం మండలంలో చింతిర్యాల క్రాస్ రోడ్ వద్ద మణుగూరు డిఎస్పి రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నాకాబంది నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో, సుమారు 100 వెహికల్ లను చెక్ చేసి జరిమానా విధించారు. అదేవిధంగా 13 నెంబర్ ప్లేట్ లేని మోటార్ సైకిల్ లను గుర్తించి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, అదే విదంగా వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం సిఐ చిలువేరు ఎల్లయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.




## ఉపాధ్యాయులు బోధనా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి

**డిఈఓ డి. వాసంతి**

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 23:**



మణుగూరు మండలంలోని జెడ్పీహెచ్ఎస్ కోఎడ్యుకేషన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన మూడు రోజుల ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణా కేంద్రాన్ని గురువారం జిల్లా విద్యాశాఖాధికారి (డీ ఈ వో ) డి. వాసంతి సందర్శించి శిక్షణా తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు తమ బోధనా నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఆధునిక బోధనా పద్ధతులను అవలంబిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, ప్రతి ఒక్కరూ కనీస సామర్థ్యాలు మరియు సంఖ్యాజ్ఞానం సాధించేలా కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో , ఏఎంఓ, మండల రిసోర్స్ పర్సన్లు, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బాలుర గురుకులానికి సొంత భవనం నిర్మించాలి

**పీ డీ ఎస్ యూ జిల్లా కార్యదర్శి శివ ప్రశాంత్**

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 23:**



మణుగూరులోని బీసీ బాలుర గురుకుల పాఠశాలకు సొంత భవనం నిర్మించి, మౌలిక సదుపాయాలు కల్పించాలని పీ డీ ఎస్ యూ జిల్లా కార్యదర్శి మునిగేల శివ ప్రశాంత్ డిమాండ్ చేశారు. గురువారం గురుకుల పాఠశాలను సందర్శించిన ఆయన మాట్లాడుతూ.. సొంత భవనం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో పాములు, తేళ్లు వస్తున్నాయని, ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి స్థలాన్ని కేటాయించి భవనం నిర్మించాలని కోరారు. విద్యారంగానికి సరైన బడ్జెట్ కేటాయించకపోవడం వల్లే గురుకులాల్లో సమస్యలు తాండవిస్తున్నాయని విమర్శించారు. కామన్ విద్యా విధానాన్ని తీసుకువచ్చి, ప్రభుత్వ విద్యను కాపాడాలని స్పష్టం చేశారు. ఈ సమస్యలపై జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దండగుల రామ్ చరణ్, సాత్విక్, సాగర్, సాకేత్, ప్రవీణ్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీదారులకు మైనింగ్ అధికారుల వత్తాసుకు నిరసనగా జూలై 27న కలెక్టరేట్ ముట్టడి విజయవంతం చేయండి

**మైనింగ్ శాఖ జిల్లా అధికారిని**
**వెంటనే ఉద్యోగం నుంచి తొలగించాలి**
**సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు**
**బోడ రమేష్ నాయక్**



**ఇల్లందు అర్బన్, జూలై 23, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఖజానాకు రక్షణగా నిలిచి, ప్రకృతి సంపదను కాపాడాల్సిన మైనింగ్ శాఖ జిల్లా అధికారి అక్రమ క్వారీల నిర్వాహకులతో కుమ్మక్కై వందల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడుతున్నారని సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు బోడ రమేష్ నాయక్ ఆరోపించారు. ఇల్లందు మండలం ధర్మారం తండాలో జూలై 27న నిర్వహించనున్న భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఏర్పాటు చేసిన సేవాలాల్ సేన ప్రత్యేక సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐడీఓసీ కార్యాలయానికి సమీపంలోని తోగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఏకంగా ఆరు అక్రమ క్వారీలు యథేచ్ఛగా కొనసాగుతున్నప్పటికీ జిల్లా మైనింగ్ అధికారి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక భారీ అవినీతి ఉందని ఆరోపించారు. ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారులు స్వయంగా తనిఖీలు నిర్వహించి అక్రమ క్వారీలను సీజ్ చేసే వరకు స్థానిక అధికారులకు అవి కనిపించకపోవడం విచారకరమన్నారు. చట్టబద్ధమైన ఆధారాలతో ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ సంబంధిత అధికారిపై ఇప్పటివరకు విచారణకు ఆదేశాలు ఇవ్వకపోవడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ద్రోహం చేసిన అధికారిని కేవలం సస్పెండ్ చేయడం సరిపోదని, వెంటనే ఉద్యోగం నుంచి శాశ్వతంగా తొలగించి, ఆయనపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో జూలై 27న నిర్వహించనున్న భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ మహా ముట్టడి కార్యక్రమానికి ఇల్లందు మండలం, ధర్మారం తండాతో పాటు పరిసర ప్రాంతాల గిరిజనులు, యువత, పర్యావరణ పరిరక్షణకు మద్దతుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బోడ రమేష్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సేవాలాల్ సేన నాయకులు భూక్యా సక్రు నాయక్, భూక్యా జగన్ నాయక్, భూక్యా బాలు నాయక్, మూడ్ చిన్న నాయక్, నాగరాజు నాయక్, సురేష్ నాయక్ తదితరులు, గిరిజన యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# వ్యవసాయ రంగంలో విదేశీ పెట్టుబడులను వ్యతిరేకించాలి

**- సిపిఎం..**

**తల్లాడ జులై 23: ప్రభాతవార్త**



తల్లాడ మండల కేంద్రంలో సిపిఎం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విదేశీ పెట్టుబడులను ప్రోత్సహిస్తూ తీసుకుంటున్న నిర్ణయాలను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్ల రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతులు పండిస్తున్న పత్తి, మిర్చి, ధాన్యానికి గిట్టుబాటు ధరలు లేక తీవ్ర నష్టాలు చవిచూస్తున్నారని తెలిపారు. విదేశీ దేశాల్లో రైతులకు వివిధ రకాల సబ్సిడీలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, ధరల హామీ వంటి సౌకర్యాలు ఉండటంతో వ్యవసాయం లాభదాయకంగా సాగుతుండగా, మన దేశ రైతులకు తగిన సబ్సిడీలు, గిట్టుబాటు ధరలు, ప్రభుత్వ మద్దతు లేక వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడుతోందని అన్నారు. వ్యవసాయ రంగంలో విదేశీ పెట్టుబడులను అనుమతించడం వల్ల దేశ ఆహార భద్రత, రైతుల స్వావలంబన దెబ్బతింటుందని పేర్కొన్నారు. అందువల్ల కేంద్ర ప్రభుత్వం విదేశీ పెట్టుబడులకు సంబంధించిన నిర్ణయాలను వెంటనే వెనక్కి తీసుకొని రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికుల ప్రయోజనాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు చలమల విఠల్‌రావు, అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, పులి కృష్ణయ్య, కళ్యాణపు కృష్ణయ్య, సత్తెనపల్లి నరేష్, చల్లా నాగేశ్వరరావు, పులి వెంకటనరసయ్య, మన్నేపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# చేయి నొప్పికి చక్కని చికిత్స

**ఇల్లందు ప్రభుత్వ ఆస్పత్రిలో అందుబాటులో ఆర్థోపెడిక్ సేవలు**
**ఎక్స్‌రే పరీక్షల అనంతరం పీఓపీ కట్టుతో చికిత్స**
**రోగులకు నాణ్యమైన వైద్య సేవలందిస్తున్న వైద్యులు**



**ఇల్లందు, జూలై 23 ప్రభాతవార్త:** ఇల్లందు ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిలో చేయి నొప్పితో వచ్చిన ఇద్దరు రోగులకు ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ కె. చంద్రశేఖర్, డాక్టర్ వరుణ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం నాణ్యమైన వైద్య సేవలు అందించారు. ముందుగా రోగులను క్షుణ్ణంగా పరీక్షించిన వైద్యులు, అనంతరం ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు. పరీక్షల నివేదికల ఆధారంగా అవసరమైన రోగులకు పీఓపీ కట్టు వేసి చికిత్స అందించినట్లు తెలిపారు. సకాలంలో సరైన చికిత్స అందడంతో రోగులు ఉపశమనం పొందినట్లు పేర్కొంటూ, ప్రభుత్వ ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన, అందుబాటులో ఉండే వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ఆస్పత్రి ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆర్థోపెడిక్ సమస్యలతో వచ్చే రోగులకు అవసరమైన పరీక్షలు, చికిత్సలు సమర్థవంతంగా అందిస్తున్నామని చెప్పారు. అత్యాధునిక వైద్య పరికరాలు, మరిన్ని ప్రత్యేక సేవలను దశలవారీగా అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. చేయి, కాలు నొప్పులు, ఎముకలకు సంబంధించిన గాయాలు లేదా ఫ్రాక్చర్ల వంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప ప్రభుత్వ ఆస్పత్రిని సంప్రదించి చికిత్స పొందాలని వైద్యులు ప్రజలకు సూచించారు.

# భూక్యా రవికుమార్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన కొత్తగూడెం బార్ న్యాయవాదులు

**ఇల్లందు, జూలై 23, ప్రభాత వార్త:** ఇల్లందుకు చెందిన భూక్యా రవికుమార్ నాయక్ అకాల మరణం పట్ల సంతాపం వ్యక్తం చేసిన కొత్తగూడెం బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాదులు. గురువారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, రవికుమార్ నాయక్ మృతి పట్ల తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబానికి ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, ఈ క్లిష్ట సమయంలో తమ అండదండలు ఉంటాయని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో న్యాయవాదులు లావుడియా రవికుమార్ నాయక్, బానోత్ దేవదాస్, ఎల్‌హెచ్‌పీఎస్ రమేష్ నాయక్, బోడ వినయ్ కుమార్, బోడ మంగీలాల్, మలోతు ప్రసాద్, ధరావత్ రాధాకృష్ణ, నవీన్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.



# కామేపల్లిలో ప్రభుత్వ పశు వైద్యశాల భవనం నిర్మాణానికి కృషి

**మాజీ ఎంపీటీసీ దొడ్డిగర్ల సుందరం**

**కామేపల్లి, జూలై 23 ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన కామేపల్లిలో ప్రభుత్వ పశు వైద్యశాల నూతన భవన నిర్మాణానికి కృషి చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ దొడ్డిగర్ల సుందరం అన్నారు. పశువైద్య శాల భవనం నిర్మించి అనేక దశాబ్దాలు గడుస్తుండటంతో ఆ భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరి ప్రమాద భరితంగా ఉందని తెలిపారు. రైతులు, పశువైద్య సిబ్బంది ప్రమాద భరిత భవనంతో భయాందోళన చెందుతున్నారని తెలిపారు. గురువారం శిథిలావస్థకు చేరి ప్రమాద భరితంగా ఉన్న పశువైద్య శాలను సందర్శించి డాక్టర్ జి.నాగులు, సిబ్బంది, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకువెళ్లి నూతన భవనం మంజూరు, నిర్మాణం కొరకు కృషిచేసి ఇబ్బందులను తొలగించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూక్య సుమన్ నాయక్, సూ దనపు కోటయ్య, అజ్మీర చిన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాభావ పరిస్థితుల వలన రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలి

**అవగాహన కార్యక్రమంలో ఏవో తారా దేవి**

**కామేపల్లి, జూలై 23 ప్రభాతవార్త:**

వర్షాభావ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి భూక్య తారా దేవి కోరారు. వర్షాభావ పరిస్థి తులు, ప్రత్యామ్నాయ పంటలు, పంట నీటి కుంటల నిర్మాణం పై గురువారం నిర్వహించిన రైతు అవగాహన కార్యక్ర మంలో ఆమె పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. కామేపల్లి మండల పరిధిలోని కామేపల్లి, గరిడేపల్లి, ముచ్చర్ల, మద్దులపల్లి, గోవింద్రాల పంచాయతీలలో సర్పంచ్ అధ్యక్షతన అవగాహన సదస్సు లు నిర్వహించారు. ప్రస్తుత వాతావరణ ప రిస్థితులు, వర్షాభావ పరిస్థితుల వలన రైతులు ఆరుతడి పంటలు మినుము, పెసర, అలసందలు, నువ్వులు, ఆముదం, పొద్దు తిరుగుడు వంటి పంటలు సాగు చేయాలని కోరారు. పంట కుంటలపై అవ గాహన కల్పించి రైతులకు తద్వారా కలిగే లాభాలను వివరించడం జరిగింది. ఈ కా ర్యక్రమంలో అయా గ్రామ సర్పంచ్ లు, కామేపల్లి గ్రామ ఉపసర్పంచ్ అజ్మీర నా గమణి, ఏఈఓలు కే.శ్రీకాంత్, బి.జగదీశ్వర్, జి.దీపక్ రెడ్డి, బి.భాస్కర్, పంచాయతీ కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు. కామే పల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స ర్పంచ్ అజ్మీర బుల్లి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఇంజ నీర్ శ్యామ్ పాల్గొని రైతులకు మండలం లో ఉన్న వివిధ చెరువులలో, కుంటలలో ఉన్న నీటి నిలువల సామర్థ్యాల గురించి పలు సూచనలు చేశారు.

## రింగ్‌రోడ్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ ధర్నా

**అశ్వారావుపేట అర్బన్, జూలై 23 (ప్రభాతవార్త):**
కేంద్ర మోదీ ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా మండల కేంద్రం అశ్వారావుపేటలో కాంగ్రెస్ పార్టీ గురువారం భారీ నిరసన ర్యాలీ నిర్వహి ంచారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు ఇతర ప్రతిపక్ష నాయకుల అరెస్టులను ఖండిస్తూ, నీట్ పరీక్ష పేపర్ లీక్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే



రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బైఠాయించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని అణచివేసే కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్షాల గొంతును అరెస్టులు, వేధింపులతో అణచివేయాలని చూస్తున్న బీజేపీ ప్రభుత్వ చర్యలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. అదేవిధంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టిన నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ జూపల్లి రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోట మైసమ్మ తల్లికి అలంకరణ

**తల్లాడ జూలై 23: (ప్రభాతవార్త**



తల్లాడ లోని కోట మైసమ్మ తల్లి ఆలయంలో ఉన్న అమ్మవారికి ఆషాఢ మాసం తొమ్మిదో రోజు శాకంబరీ అలంకరణ ఘనంగా నిర్వహించారు కూరగాయలతో లగడపాటి కృష్ణమోహన్ ధనలక్ష్మి ✓ గూండా రమేష్ వాణి దంపతులు అందంగా అలంకరించారు ఈ కార్యక్రమంలో లగడపాటి నెహ్రూ మాధవిలు పాల్గొన్నారు

## ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు

### రెడ్డిగూడెంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు

**అశ్వారావుపేట రూరల్, జూలై 23 (ప్రభాతవార్త):**
రాష్ట్ర బిఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పుట్టినరోజు వేడుకలను బిఆరఎస్ నాయకుల ఆధ్వర్యంలో ముందస్తుగా గురువారం ఘనంగా నిర్వహి ంచారు. ఈ క్రమంలో మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో కెటిఆర్ బర్త్‌డే సందర్భంగా బిఆరఎస్ నాయకులు డాక్టర్ భూక్యా ఉదయ జ్యోతి భూక్యా ప్రసాద్ దంపతులు, కాసాని నాగ శేష పద్మ చంద్ర మోహన్ దంపతుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని వైరా మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లుతో కలిసి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆరఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావులు రిబ్బన్ కటచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కెటిఆర్‌కి ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు కెటిఆర్ పుట్టినరోజు సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని. దీని వల్ల అనేకమంది నిరుపేదలకు ఆర్థిక భారం తగ్గుతుందని. ఎంతోమందికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కెటిఆర్ ఎల్లప్పుడూ ప్రజా సంక్షేమానికే ప్రాధాన్యత ఇచ్చే నాయకుడని వారి స్ఫూర్తితో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని అన్నారు. ప్రజల ఆశీస్సులతో కెటిఆర్ మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిపాల్, సీతారామస్వామి, రావు జోగేశ్వరరావు, జ్యూపల్లి రమణరావు, మోహన్ రెడ్డి, బిర్రం వెంకటేశ్వరరావు, సంక ప్రసాద్, చిన్నశెట్టి నరసింహ, చందా లక్ష్మి ✓ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ సందర్శించిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట రూరల్ జూలై 23 (ప్రభాతవార్త :**
ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని ఎమ్మెల్యే జారె అన్నారు. గురువారం మండలంలో డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడు రోజుల మండల స్థాయి ఇంటిగ్రేటెడ్



ఇన్ సర్వీస్ టీచర్స్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు మారుతున్న విద్యా, విధానాలకు అనుగుణంగా తమ బోధన నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరచడంలో ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు ప్రశాంతమైన వాతావరణంలో శిక్షణ అందించడం అభినందనీయమన్నారు. అలాగే త్వరలో పదవి విరమణ పొందనున్న ఉపాధ్యాయులు ఎం.మరియన్న, జల్లిపల్లి వెంకటేశ్వరరావు లను ఎమ్మెల్యే జారె, ఎంఈఓ జగపతి శాలువా తో సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా జనరల్ సెక్రటరీ పొదిలి జ్యోతి, లక్ష్మి ✓ ,మద్దిశెట్టి సత్య ప్రసాద్, స్థానిక నాయకులు చీకటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో వాహన తనిఖీలు చేసిన పోలీసులు

**అశ్వారావుపేట రూరల్, జూలై 23 (ప్రభాతవార్త):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బి రోహిత్ రాజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అశ్వారావుపేట ఎసఐ యయాతి రాజు తన సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ పరిధిలో స్థానిక రింగ్ సెంటర్ వద్ద నాకాబంది నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్ ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు నిర్వహించి వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలలో మొత్తం 256 వాహనాలను సోదా చేసి సరైన పత్రాలు లేని వారిపై జరిమానా/చలాన్లు విధించారు. ఈ తనిఖీల్లో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.








## అక్రమ అరెస్టులపై నిరసన

**దమ్మపేట రూరల్ జూలై 23 (ప్రభాతవార్త :**
విద్యార్థులపై లాఠీచార్జి, మల్లికార్జున ఖర్గే,రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, అరెస్టులపై మండల కేంద్రంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పార్టీ శ్రేణులతో కలిసి నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ ప్రశ్న పత్రాల లీకేజీలతో యువత భవిష్యత్తు ఆందోళన కరంగా మారిందని వారి భవిష్యత్తు కోసం విద్యార్థులు



శాంతియుతంగా ఆందోళన చేపడితే మోడీ ప్రభుత్వం పోలీసులతో అమానుషంగా లాఠీ ఛార్జ్ చేయటం ప్రజాస్వామ్య విలువలకు తీవ్ర విరుద్ధం అని మండిపడ్డారు. వారికి మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని ఎమ్మెల్యే జారె స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కక్కిరాల రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాకా రమేష్, సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, గ్రామ శాఖ అధ్యక్షులు చిట్టిబాబు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిశెట్టి సత్యప్రసాద్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి పొదిలి జ్యోతి, మహిళ బి బ్లాక్ అధ్యక్షురాలు సున్నం లక్ష్మి ✓, మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకట రామారావు, మాజీ ఆత్మ కమిటీ ఛైర్మన్ కె.వి సత్యనారాయణ,సీనియర్ నాయకులు రావు గంగాధర్ రావు, చిన్న శెట్టి యుగంధర్, గోపి, గట్ల నాగరాజు, సర్వేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి నిరోధక పోస్టర్ ఆవిష్కరించిన తహసిల్దార్

**దమ్మపేట రూరల్ జూలై 23 (ప్రభాతవార్త :**
స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో అవినీతి నిరోధక అవగాహన పోస్టర్ ను తాహసిల్దార్ మద్దినేని మురళి ఆవిష్కరించారు. పోస్టర్ కార్యాలయం వెలుపల గోడ పై ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం, నిజాయితీతో కూడిన పరిపాలనను ప్రజలకు అందించాలని, దీనికి ప్రతి ఉద్యోగి కట్టుబడి ఉండాలన్నారు. ప్రభుత్వ సేవలు పొందేందుకు దళారులను ఆశ్రయించకుండా నేరుగా కార్యాలయాన్ని సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ఎవరైనా లంచం కోరిన, అవినీతికి పాల్పడిన సంబంధిత అధికారులకు, అవినీతి నిరోధక శాఖకు వెంటనే సమాచారం అందించాలని తెలిపారు. అవినీతిని అంతమొందించడం ప్రతి పౌరుడు బాధ్యత అని తాహసిల్దార్ మద్దినేని మురళి తెలిపారు. ప్రజలకు మరింత పారదర్శకంగా సేవలు అందించడం కోసం పోస్టర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.



## విద్యార్థులపై ఢిల్లీ పోలీసుల లాఠీచార్జ్ పట్ల ఖండన

**విద్యార్థుల పై బనాయించిన కేసులను ఎత్తివేయాలి.**

**బస్టాండ్ సెంటర్లో సంఘీభావంగా మానవహారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం**

*కారేపల్లి జూలై 23 ప్రభాతవార్త*

విద్యార్థులపై ఢిల్లీ పోలీసుల లాఠీచార్జ్ ను ఖండిస్తూ విద్యార్థుల పై బనాయించిన కేసులను ఎత్తివేయాలి డిమాండ్ చేస్తూ గురువారం కారేపల్లి పిడిఎస్యు మండల కమిటీ ఆధ్వర్యంలో కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి సెంటర్ వరకు విద్యార్థులతో భారీ ప్రదర్శన నిర్వహించి బస్టాండ్ సెంటర్లో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగాఖమ్మం జిల్లా పిడిఎస్యు అధ్యక్షులు జి మస్తాన్ పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి వై జానకి లు మాట్లాడుతూ ఉన్నత విద్యలో నెలకొన్న అవినీతి, పరీక్షల అక్రమాలు, విద్యా వ్యవస్థలో పెరుగుతున్న సంక్షోభానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, అన్నారు. పేపర్ లీకేజీలో బాధ్యులైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీజేపీ ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన శాంతియుత ధర్నాపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం దుర్మార్గం అన్నారు. విద్యార్థులను బలవంతంగా చెదరగొట్టడం, పలువురిని అదుపులోకి తీసుకోవడం అత్యంత ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య అని దుయ్యబట్టారు.ప్రజాస్వామ్య దేశంలో శాంతియుతంగా నిరసన తెలియజేయడం ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు. ఉందన్నారు. ఆ హక్కును అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం పోలీసు బలగాలను ప్రయోగించడం తీవ్రంగా ఖండనీయమైనది అన్నారు. విద్యార్థులు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా వారిపై లాఠీలు ఎక్కించడం కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణిని మరోసారి బహిర్గతం చేసిందన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యా సమస్యలు, పరీక్షల నిర్వహణలో అక్రమాలు, పరిష్కరించకుండా నిరసనలను అణచివేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తుందన్నారు.విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌ను వెంటనే ఖండిస్తూ, అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలని, వారిపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాము అన్నారు. విద్యార్థుల ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షి ంచాలని, వారి న్యాయమైన డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరుతున్నాము.దిరిశి ధర్నాపై జరిగిన లాఠీచార్జ్‌పై న్యాయ విచారణ జరపాలి.అరెస్టు చేసిన విద్యార్థులు, యువతను వెంటనే బేషరతుగా విడుదల చేయాలన్నారుఈ కార్యక్రమంలో పిడిఎస్యు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు గాంధీ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ కారేపల్లి పిడిఎస్యు మండల కార్యదర్శి సంజయ్ చందు సన్నీ తదితరులు పాల్గొన్నారు.



## రఘుపతి రెడ్డి కుటుంబానికి అండగా ఉంటా

**ఆయన మరణం కాంగ్రెస్కు తీరని లోటు**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆవేదన..**

*తల్లాడ జులై 23: ప్రభాత్ వార్త*

సీనియర్ కాంగ్రెస్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షు డైన దగ్గుల రఘుపతి రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీ కి తీరనిలోటని ఆయన కుటుంబానికి అండగా ఉంటామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు



గురువారం రఘుపతి రెడ్డి ఇంటికి వెళ్లి ఆయన సతీమణి ఇద్దరు కుమారులను పరామర్శించిన అనంతరం చిత్రపటానికి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రఘుపతి రెడ్డితో తనకు ఎప్పటినుంచో పరిచయం ఉందని కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలు చిరస్మర నీయంగా ఉంటాయని గుర్తు చేశారు ఈ సందర్భంగా సతీమణి ఓదార్చారు ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ సుడా చైర్మన్ పువ్వాళ దుర్గాప్రసాద్ చైర్మన్ రాయల మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వరరావు మండల అధ్యక్షుడు గొడుగునూర్ లక్షి ్మరెడ్డి దుండేటి వీరారెడ్డి కాపా సుధాకర్ గోవింద శ్రీనివాసరావు జక్కంపూడి కిషోర్ సర్పంచులు కటికి కిరణ్ కుమార్ దీవె లా వెంకటేశ్వరరావు కాపారామారావు కోసూరు వెంకటేశ్వర్లు గణే సుల రవి బి రెడ్డి ముత్తారెడ్డి దీవె లా బాబు భూక్య అంజయ్య తదితరులు పాల్గొన్నారు



## ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించండి..

*తల్లాడ జులై 23 :ప్రభాతవార్త*



ఎల్ నీ ఓ ప్రభావం వల్ల రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారిస్తేనే లాభపడతారని సత్తుపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు వి శ్రీనివాస్ రెడ్డి అన్నారు మండల పరిధిలోని నూతనకల్లో జరిగిన సమావేశంలో ఎంపీడీవో ఏ శ్రీధర్ రాజు ఏవో ఎండి తాజుద్దీన్ ఏ ఈ లు నవ్య రాయల ప్రసాద్ తో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని అత్యాశకు పోయి వరి పంట వేసుకుంటే నష్టపోతారని రైతులు పప్పు ధాన్యాలు చిరుధాన్యాలు నూనె గింజల పంటలు సాగు చేయాలని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీదేవి ఈసీఈ అరుంధతి పాల్గొన్నారు

## మల్లారం గ్రామపంచాయతీలో రికార్డులు పరిశీలన

*తల్లాడ జులై 23 :ప్రభాతవార్త*

మల్లారం గ్రామపంచాయతీలో జరుగుతున్న పనులను గతంలో చేసిన పనులను కల్లూరు డిఎల్ పి ఓ కె విజయలక్షి ్మ తనిఖీ చేశారు గురువారం పంచాయతీలు పలు రికార్డులను పరిశీలించిన అనంతరం సంతృప్తి వ్యక్తం చేసి గ్రామంలో ఉన్న నర్సరీలు సేగ్రిగేషన్ షెడ్డు ను సర్పంచ్ కటి కిరణ్ కుమార్ ఎంపీ ఓ ఆర్ హరికృష్ణ పంచాయతీ కార్యదర్శి ఎస్కె సిద్ధిక్ మియా తో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు పంచాయతీలకు మంజూరైన పనులను నాణ్యతతో చేయాలని చేసిన పనులు కూడా సంతృప్తిగా ఉన్నాయని వెల్లడించారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ పుల్లయ్య పాల్గొన్నారు






## రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**సీపీఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు**

*వైరా టౌన్ జూలై 23 (ప్రభాతవార్త)*

ఈ నెల 28న కొనిజర్ల-వైరా మండలాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న సీపీఐ రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సీపీఐ వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు పిలుపు నిచ్చారు.వైరా పార్టీ కార్యాలయంలో బండారుపల్లి ముత్తయ్య అధ్యక్షతన



జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తల్లో రాజకీయ అవగాహన, సిద్ధాంతపరమైన చైతన్యం పెంపొందించడంలో ఈ శిక్షణ తరగతులు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పార్టీ బలోపేతానికి, సమర్థవంతమైన ప్రజా ఉద్యమాల నిర్వహణకు రాజకీయ శిక్షణ ఎంతో అవసరమని పేర్కొన్నారు.వైరా మండలంలోని సీపీఐ నాయకులు, కార్యకర్తలు అందరూ తప్పనిసరిగా ఈ శిక్షణ తరగతులకు హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో మండల సహాయ కార్యదర్శి మూటకొండ కొండా రామకృష్ణ, గారపాటి అశోక్, కోట నాగేశ్వరరావు, అప్పం సుధాకర్, దాసరి హరీష్, ధారా వెంకటేశ్వర్లు, చింతమాల గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ బోధకుడిగా ఎదిగితేనే విద్యార్థులు విజేతలు

*కారేపల్లి జూలై 23 ప్రభాతవార్త*

ప్రతీ ఉపాధ్యాయుడు ఉత్తమ బోధకుడిగా ఎదిగితేనే విద్యార్థులు విజేతలుగా మారగలరని మండల విద్యాశాఖ అధికారి ఎన్ జయరాజు అన్నారు. సింగరేణి మండలంలో గల ప్రాథమిక, ప్రాథమికోన్నత, పాఠశాలల లో పనిచేయుచున్న సెకండరీ గ్రేడ్ టీచర్లకు గురువారం ఆరు రోజులు శిక్షణ కార్యక్రమాలు ఈ రోజు శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి డి జయరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూబోధన నైపుణ్యాలు మెరుగుపడితే పఠన లెక్కింపు, విశ్లేషణాత్మక ఆలోచన, సామ ర్థ్యాలు విద్యార్థుల్లో లక్ష ్య నిర్ధారణ అలవాటు చేయాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన పద్ధతులను అవలంభించా లన్నారు.ఉపాధ్యాయులు నిరంతరం కొత్త విషయా నేర్చుకుంటూ విద్యార్థులకు బోధిం చి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని తెలిపారు.ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటించి ఈ శిక్షణలో రిసోర్స్ పర్సన్లు చెప్పిన విషయాలను, మెళకువలను శ్రద్ధగా విని మీ మీ పాఠశాలల్లో విద్యార్థులకు చక్కగా బోధించి వారి విద్యాభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ గా ఎల్ లక్ష ్మణ్ ఎండి జాకీర్ బాబా బి శ్రీనివాసరావు బి వీరన్న శిక్షణ ఇచ్చారు.



## నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం చేయూత

**అధైర్య పడవద్దు ప్రభుత్వం అండగా ఉంటుంది**

**సీనియర్ కాంగ్రెస్ నేత జగన్బాధితురాలికి సీఎంఆర్ఎఫ్ చెక్ అందజేత**

*కారేపల్లి జూలై 23 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకుంటుందని బాధితులు ఎవరు అధైర్య పడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగండ్ల జగన్ అన్నారు.సింగరేణి మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన జోగ మల్లమ్మ కు మంజూరైన 48 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు నా గండ్ల జగన్ గ్రామ సర్పంచ్ మూడు కిషోర్ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు కూడా మెరుగైన వైద్యం పొందాలనే ఉద్దేశంతో, వారికి వైద్యం ఆర్థికంగా భారం కాకూడదని ప్రభుత్వం ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా బాధితులకు సహాయం అందజేస్తుందన్నారు. వందల కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయడం వల్ల ఎంతో ప్రయోజనం చేపడుతుందన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన సదుపాయాలను ప్రభుత్వం సమకూరుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అజ్మీరా ఈర్యా, సురేందర్ రెడ్డి ,బాణోత్ నవీన్, కుంజా రామకృష్ణ ,అజ్మీరా సుమన్, మూడ్ కిరణ్ పాల్గొన్నారు.



# చెరువు ఆక్రమణలపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన రైతులు

### వెనుకకుంట చెరువు సర్వే చేపిస్తా

### రైతులకు హామీ ఇచ్చిన కలెక్టర్

**సత్తుపల్లి జులై 23 ప్రభాతవార్త**

సత్తుపల్లి మండలం పాకల గూడెం గ్రామపంచాయతీలో ఉన్న ఒక్కగాని ఒక్క వెనుకకుంట చెరువు ఆంధ్ర వాసుల కబంధహస్తాల్లో చిక్కుకుందని గురువారం సత్తుపల్లి వచ్చిన ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఏస్ కు సర్పంచ్, ఉప సర్పంచ్, ధారావత్ సునీత కృష్ణ, చిన్న శెట్టి మాధవరావుల ఆధ్వర్యంలో రైతులు ఆక్రమణకు గురైన చెరువుపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. బెతుపల్లి రెవెన్యూ పరిధిలోనిసత్యనారాయణపురం గ్రామసమీపంలో 133 సర్వే నెంబర్ లో 32 ఎకరాల విస్తీర్ణంలో నాటి పూర్వికులు చెరువు నిమిత్తం ఇవ్వటం జరిగింది. పాకలగూడెం గ్రామపంచాయతీ మొత్తానికి వెనుకకుంట ఈ ఒకే ఒక్క చెరువు రైతులకు గత కొన్నాళ్ల నుంచి 100 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో పంటలకు సాగునీరు అందిస్తుంది. ఇట్టి చెరువుపై సరిహద్దున గల ఆంధ్ర ప్రాంతానికి చెందిన చింతంపల్లి గ్రామ వాసులు కన్నేసి గతంలో పనిచేసిన తాసిల్దార్ కు లక్షలు ధారబోసి దాదాపు 25 ఎకరాలు దొంగ పాస్ పుస్తకాలు పొంది ఆక్రమించుకున్నారు. చెరువు విస్తీర్ణం 32 ఎకరాలు ఉండవలసింది ఇట్టి



చెరువు లోతట్టు ప్రాంతంలో ఆంధ్రవాసులు దొంగ పాస్ పుస్తకాలతో ఆక్రమించుకున్న భూముల్లో పామాయిల్, మొక్కజొన్న, వేరుశనగ, తదితర పంటలు వేసి సాగు చేస్తున్నారని ఇప్పుడు కేవలం చెరువు విస్తీర్ణం ఏడు ఎకరాలు మాత్రమే ఉందని ఆయా కట్టు భూముల కు సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని రైతులు, గ్రామస్తులు, కలెక్టర్కు వివరించారు. రైతులు బాధలు విన్న కలెక్టర్ వెనక కుంట చెరువును తక్షణమే సర్వే చేయాల్సిందిగా సంబంధిత అధికా రులను జిల్లా కలెక్టర్ దివాకర్ టిఏస్ ఆదేశించారు. చెరువు పూర్వం స్థితిని సర్వే చేపించిమీకుఅప్పచెబుతానని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఏస్ రైతులకు హామీ ఇచ్చారు. గ్రామ ప్రముఖులు గుమ్మల్ల అప్పారావు, మలిశెట్టి శ్రీనివాసరావు, పటాన్ హుస్సేన్ ఖాన్, పటాన్ గఫూర్ ఖాన్, తదితర రైతులు గ్రామస్తులు పెద్ద ఎత్తున కలెక్టర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

# మర్లపాడులో బీజేపీ హెల్ప్ డెస్క్ ఏర్పాటు

**వేంసూర్, జూలై 23,ప్రభాతవార్త.**




భారతీయ జనతాపార్టీ జాతీయ నాయకులు, తమిళనాడు కర్ణాటక సహా ఇంచార్జి మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర, జిల్లాపార్టీ ఆదేశాల మేరకు మర్లపాడులో గురువారం వేంసూర్ మండల అధ్యక్షులు గొర్ల ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు భీమిరెడ్డి బాలకృష్ణారెడ్డి నేతృత్వంలో ఎస్ఐఆర్ (శీ.ఖి) పై ప్రత్యేక హెల్ప్ డెస్క్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ అనేది ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జరిగే సాధారణ ప్రక్రియ మాత్రమేనని, ప్రతిపక్షాల అపోహలను ప్రజలు నమ్మవద్దని, అక్రమ వలసదారులు, చనిపోయినవారు, రెండు మూడు చోట్ల ఓట్లు ఉన్నవారి పేర్లు మాత్రమే నిబంధనలకు అనుగుణంగా తొలగిస్తారని, నూతనంగా 18 సంవత్సరాలు నిండిన యువత ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఖమ్మం జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భాస్కర్ణి వీరంరాజు మాట్లాడుతూ నరేంద్ర మోదీనేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం హైడ్రోజన్ రైళ్లు, బ్రహ్మోస్ క్షిపణుల తయారీతో ప్రపంచ దేశాలతో పోటీపడుతూ అగ్రగామిగాదూసుకుపోతుంటే, దానిని ఓర్వలేక బంగ్లాదేశ్, నేపాల్ తరహాలో అల్లర్లు సృష్టించి దేశాన్ని అస్థిరపరచాలని విదేశీ శక్తులు పన్నుతున్న కుట్రలకు, తాయిలాలకు అలవాటుపడిన ప్రతిపక్షాలు వంతపాడటం దారుణమన్నారు. 50 ఏళ్లకు పైగా దేశాన్ని పాలించి, అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించి, బోఫోర్స్, 2జి, బొగ్గు కుంభకోణం, గడ్డి స్కామ్‌లతో పాటు ఎన్నో పేపర్లీకేజీలకుకేంద్రబిందువైన కాంగ్రెస్ పార్టీ, నేడు ఆరాచక శక్తులతో చేతులు కలపడంలో ఆశ్చర్యం లేదని , నీట్ పరీక్ష విషయంలో కేంద్రం వెంటనే పునఃపరీక్ష నిర్వహించి చిత్తశుద్ధి చాటుకుంటే, విద్యార్థుల ప్రయోజనాలను విస్మరించి చెల్లించాల్సిన రూ. 8,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ఎగ్గొట్టిన రాష్ట్ర ప్రభుత్వం, అదే విద్యార్థుల చదువులనుపక్కనపెట్టించివారిని నిరసన ర్యాలీలకు తీసుకురావటం దుర్మాం గ్గమని, వారి భవిష్యత్తు పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే తక్షణమే 8000 కోట్ల బకాయిలు చెల్లించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో వచ్చిన బుగ్గపాడు ఫుడ్ పార్క్ భూములనుతాయిలాలకోసం ఆంధ్ర వారికి దొడ్డిదారిన కట్టబెట్టేఅక్రమకేటాయింపులను తక్షణమే రద్దు చేసి, స్థానిక రైతుల పంటల ఆధారిత పరిశ్రమలకు, యువత ఉపాధికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొర్ల ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు భీమిరెడ్డి బాలకృష్ణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి యామవరపు అప్పారావు, బండి వెంకట్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ముగ్గు వెంకటాపురంలో కార్యాచరణ గ్రామ సభ

**కల్లూరు, జులై 23,ప్రభాతవార్త:**



ఎల్ నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితి ప్రత్యామ్నాయ ఏర్పాట్లుపై ముగ్గు వెంకటాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యాచరణ గ్రామ సభ నిర్వహించి గ్రామంలో లో రైతులకు, ప్రజలకు వ్యవసాయ రంగం లో, పశు పోషణ లో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేయుటకు సంబందిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ గ్రామ సభ నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేసరి నిర్మల, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీఓ, సురేశ్ బాబు,వెటర్నరీ, ఏఈ ఐబీ, ఏఈఓ, ఏ ఈ ట్రాన్స్కో, పంచాయితీ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఏరియా హాస్పిటల్ సమస్యలు పరిష్కరించండి

### ఉప ముఖ్యమంత్రి కి వినతి పత్రం ఇచ్చిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి జులై 23 ప్రభాతవార్త** నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో ఇటీవల నూతనంగా ప్రారంభించిన 100 పడకల ఏరియా హాస్పటల్లో నెలకొన్న పలు రకాల సమస్యలు పరిష్కరించాలని గురువారం సత్తుపల్లి వచ్చిన ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయకుమార్, హాస్పిటల్ సూపరెంటెంట్ డాక్టర్ సూర్యనారాయణ నాయక్ లు కలిసి వినత పత్రం అందించారు. హాస్పటల్లో వైద్యులు కొరతతో పాటు, నర్సింగ్ సిబ్బంది అవసరమని, పారిశుధ్య కార్మికుల నియామకాలు, హాస్పటల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు, వైద్య పరికరాలు వస్తువు లు, తదితర సమస్యలు పరిష్కరించాలని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దృష్టికి ఎమ్మెల్యే దంపతులు తీసుకెళ్లడం జరిగింది. సానుకూలంగా స్పందించిన డీసీఎం బట్టి త్వరలో పరిశీలించి పరిష్కరిస్తానని ఎమ్మెల్యే దంపతులకు హామీ ఇచ్చారు.



# భూ రీసర్వేను వందశాతం పారదర్శకంగా నిర్వహిస్తున్నాం

**-రైతుల సమక్షంలోనే సరిహద్దుల నిర్ధారణ**

**-తహసీల్దారు కార్యాలయంలో బేతుపల్లి భూ రీసర్వే ప్రక్రియను ఎమ్మెల్యేకు వివరించిన జిల్లా కలెక్టర్**

**సత్తుపల్లి జులై 23 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూ రీసర్వే కార్యక్రమాన్ని ఖచ్చితంగా నిబంధనలకుఅనుగుణంగా పారదర్శకంగానిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్ అన్నారు. గురువారం సత్తుపల్లి తహసీల్దారుకార్యాలయంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి మండల సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక బృందాలుగా బేతుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న భూ రీసర్వే వివరాలను కంప్యూటర్ లో చేసే డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో భూ సర్వే ప్రక్రియ, సేకరించిన సమాచారాన్ని డిజిటల్ రికార్డుల్లో నమోదు చేస్తున్న తీరును క్షుణ్ణంగా ఎమ్మెల్యే కు కలెక్టర్ వివరించారు. రోజుకు 10 బృందాలతో సూమరు 300 ఎకరాల భూ రీసర్వే చేస్తున్నామని, రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్ మాట్లాడుతూ రీసర్వేలో ప్రతి దశను నిబంధనలకు లోబడి, పూర్తి ఆధారాలతో నమోదు చేస్తున్నామని, సర్వే సమయంలో సేకరించిన ప్రతి వివరాన్ని భూ యజమానులు, రైతుల సమక్షంలో ధ్రువీకరించి, పంచనామ చేసిన సమాచారం, భూ హద్దులు, సర్వే నంబర్లు, విస్తీర్ణం, యాజమాన్య వివరాలు తదితర అంశాల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రత్యేకశ్రద్ధతీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ రీసర్వేతో భూముల హద్దులు శాస్త్రీయంగా నిర్ధారించబడి, భూ రికార్డులునవీకరించబడతాయని అన్నారు. రైతులకు స్పష్టమైన యాజమాన్య హక్కులు, పారదర్శక భూ రికార్డులు అందుబాటులోకి రావడంతో పాటు వంద శాతం భూ వివాదాల పరిష్కారానికి ఇది దోహదపడుతుందని అన్నారు. ప్రతి భూ రీసర్వే సమయంలో సంబంధిత రైతు వద్ద ఉన్న పట్టాదారు పాస్‌బుక్, పాత పహాణీలు, రిజిస్ట్రేషన్ పత్రాలు, సాగుకు సంబంధించిన ఇతర ఆధారాలు వంటి అన్ని పత్రాలు సర్వే నోటీసు అందించినట్లు రసీదు తీసుకోవడం, ఫోటోలతో కూడిన పంచనామా తయారు చేయడం, ఆధార్ కార్డు, మొబైల్ నంబర్ నమోదు చేయడం వంటి ప్రక్రియలను పూర్తి చేస్తున్నామని తెలిపారు. భూ సర్వే పూర్తయిన వెంటనే రైతు సమక్షంలోనే కొలతల వివరాలను వివరిస్తూ అవసరమైతే రైతు అభ్యర్థన మేరకు మరోసారి కొలతలు తీసి సందేహాలను నివృత్తి చేస్తున్నామని, రైతుకు వచ్చిన విస్తీర్ణాన్ని స్పష్టంగా తెలియజేసి, అతని అంగీకారంతో సంతకం తీసుకుంటున్నామని అన్నారు. ఇలాపారదర్శకంగా వ్యవహరిస్తూన్నాం కాబట్టి రీసర్వేపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహ్నా కమల్ పాషా, బొంతు సుమలత వేణు, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, సత్తుపల్లి తహసీల్దారు పున్నం సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సర్వేయర్లు, రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

## పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందర్ రెడ్డి వెల్లడి

*నేలకొండపల్లి, జూలై 23 (ప్రభాతవార్త):*

రాష్ట్రంలో రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, పార్టీ శ్రేణులు ఉత్సాహంతో ముందుకు సాగాలని పాలేరు మాజీ శాసనసభ్యుడు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కందాళ ఉపేందర్ రెడ్డి వెల్లడించారు. గురువారం పైనంపల్లి గ్రామం నందు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ బిఎల్ఎ లతో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథి కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూరాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని చెప్పారు. రాష్ట్రంలో మళ్లీ మన ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఏ రాజకీయ పార్టీకైనా గెలుపు, ఓటములను నిర్ణయించేది క్షేత్రస్థాయిలో అహర్నిశలు పని చేసే బూత్ ఏజెంట్లేనని ఆయన చెప్పారు. ఎల్లప్పుడూ తాను ప్రజల్లోనే ఉంటానని ఆయన చెప్పారు. ప్రతి బూత్ ఏజెంట్ క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా పని చేయాలని ఆయన చెప్పారు అనంతరం, ఇటీవల రాయగూడెం, కట్టుకాచారం, కొంగర, భైరవునిపల్లి, తిరుమలాపురం, బోదులబండ గ్రామాలలో మృతి చెందిన వారి మృతిని పురస్కరించుకొని ఆయా మృతుల కుటుంబాలను పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందర్ రెడ్డి పరామర్శించి, సంతాపం తెలిపారు. మృతుల చిత్రపటాలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, పైనంపల్లి పిఎసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నాచేపల్లి పిఎసిఎస్ అధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ, కోనాయిగూడెం గ్రామ సర్పంచ్ కోటి సైదా రెడ్డి, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, తిరుమలాపురం గ్రామ సర్పంచ్ కమ్మదన ప్రవీణ్, రాజేశ్వరపురం గ్రామ సర్పంచ్ దండా రంగయ్య, ముజ్జుగూడెం గ్రామ సర్పంచ్ బొడ్డు వసంత, బిఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు మరికంటి రేణుబాబు, ఎండి. వాజిద్, షేక్.హుస్సేన్, లింగం యలమంద, కుండా శ్రీనివాసరావు, దేవరశెట్టి వెంకటేశ్వర్లు, కొండ కనకప్రసాద్, భాజా నాగేశ్వరావు పాల్గొన్నారు.



# విద్యార్థుల లక్ష్యాలను సాధించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

## జిల్లా రిసోర్స్ పర్సన్ ఇటిక్యాల సురేష్ కుమార్ వెల్లడి

*నేలకొండపల్లి, జూలై 23 (ప్రభాతవార్త):*

విద్యార్థుల లక్ష్యాలను సాధించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని జిల్లా రిసోర్స్ పర్సన్ ఇటిక్యాల సురేష్ కుమార్ వెల్లడించారు. ప్రతీ విద్యార్థి రోజుకు 1 గంట అదనంగా నేర్చుకోవటం అలవాటు చేసుకోవాలని అని చెప్పారు. గురువారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ పాఠశాల నందు ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ కార్యక్రమం ను స్థానిక యంఈఓ బి.చలపతిరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా రిసోర్స్ పర్సన్ సురేష్ కుమార్ మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్ కోసం రోజుకు తప్పనిసరిగా ఒక గంట రెమిడియేషన్ కార్యక్రమం చేపట్టాలని సూచించారు. 1 నుంచి 5 వ తరగతి విద్యార్థులకు ప్రతీ రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు తప్పకుండా విద్యార్థులకు అలవాటు నేర్చుకోవాలని సూచించారు. వెనకబడిన విద్యార్థులకోసం ప్రత్యేక బోధన ద్వారా వారిలో ప్రతిభ చూపే విధంగా లక్ష్యాలను ఎంచుకోవాలని ఆయన చెప్పారు. మూల్యాంకనం, బోధన, అభ్యాసం, ఫీడ్బ్యాక్, నేర్చుకున్న దానిని నిర్ధారించటం వంటి కార్యక్రమాలకు సమయం కేటాయించాలని ఆయన అన్నారు. ప్రభుత్వం లక్ష్యం ను నెరవేర్చేందుకు ఉపాధ్యాయులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ప్రతీ రోజు నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు, ఆర్పీఎస్ మాధవ్, స్వామి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు రమేష్, టి.వెంగళరావు, తొర్తి సురేష్, మారగాని సత్యనారాయణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ అధికారుల తీరు పై ఫిర్యాదుల వెల్లువ...!

**వినియోగదారుల పరిష్కారం వేదికకు స్పందన కరువు**

**ఆర్టీఐ ద్వారా అడిగిన సమాచారం ఇవ్వటం లేదని రైతుల ఆవేదన**

**ప్రతీ దరఖాస్తును పరిష్కరించేందుకు పరిష్కార వేదిక ఏర్పాటు**

**వరంగల్ టీజీఎన్పీడీసీఎల్ చైర్ పర్సన్ జి.నాగప్రసాద్ వెల్లడి**

*నేలకొండపల్లి, జూలై 23 (ప్రభాతవార్త):*

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోరకు చేపట్టిన విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదికకు స్పందన కరువైంది. గురువారం రాజేశ్వరపురం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని రాజేశ్వరపురం గ్రామం లోని రైతు వేదిక వద్ద విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. కూసుమంచి, పాలేరు, రాజేశ్వరపురం, నేలకొండపల్లి, బచ్చోడు సబ్స్టేషన్ పరిధిలోని విద్యుత్తు వినియోగదారులు కోసం నిర్వహించిన వేదికకు నామమాత్రం గా హాజరయ్యారు. కేవలం 14 మంది మాత్రమే సమస్యల పై అధికారులకు ఫిర్యాదులు చేశారు. కాగా, విద్యుత్ అధికారుల తీరు పై కొందరు ఫిర్యాదులు అందించారు. నిబంధనలు ఉల్లంఘించి కనెక్షన్ లు ఇస్తున్నారని,తమ భూమి పేరున వేరే రైతుకు కనెక్షన్ ఇచ్చారని పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని దండా రాజశేఖర్ అనే వినియోగదారుడు ఫిర్యాదు చేశారు. ఆర్టీఐ ద్వారా సమాచారం అడిగినా ఇవ్వటం లేదని, సమాచార హక్కు చట్టంను అపహాస్యం చేస్తున్నారని ఆరోపించారు. అత్యవసర సమయంలో కూడ ఏ అధికారి కూడ ఫోన్ లు ఎత్తటం లేదని పలువురు అధికారుల పై ఫిర్యాదు చేశారు. ఆరేళ్ల క్రితం డీడీ తీసినా నేటి వరకు కనెక్షన్ ఇవ్వలేదని రైతు పుల్లయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజేశ్వరపురం, మోటాపురం సర్పంచ్ లు గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ అధికారుల పై పలు ఆరోపణలు చేశారు. వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికలో అధికారులు సమస్యలు వింటూ పరిష్కారం కోరకు సంబంధిత అధికారులను వివరణ అడిగారు. సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వరంగల్ టీజీఎన్పీడీఎస్ఎల్ చైర్ పర్సన్ జి.నాగప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ సమస్యలను పరిష్కారం కొరకు వినియోగదారుల వద్దకు వస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు టోల్ఫ్రీ ద్వారా ఫిర్యాదు చేసుకోవచ్చునన్నారు. విద్యుత్ వినియోగదారులు పరిష్కార వేదికలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వేదికలో వచ్చిన ప్రతి ఫిర్యాదును సత్వరమే పరిష్కారం చూపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ సంస్థ సభ్యులు ఎస్.సత్యనారాయణ, ఇండిపెండెంట్ సభ్యులు యం.రామారావు, ఖమ్మం రూరల్ డీఈఈ చింతమళ్ల నాగేశ్వరరావు, ఏడీఈ వెంకట్, ఏఈ లు జి.రవి, నారాయణరావు, సర్పంచ్ లు దండా రంగయ్య, రామారావు, రైతు ప్రతినిధులు దండా నరసింహారావు, పిట్టల వీరభద్రం, అడపాల రామారావు తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు మెగా రక్తదాన శిబిరంను విజయవంతం చేయండి.

*నేలకొండపల్లి, జూలై 23 (ప్రభాతవార్త):*

కార్పోరేట్ స్థాయిలో ప్రభుత్వ హస్పిటల్ లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ కే.రాజశేఖర్ గౌడ్ వెల్లడించారు. నేలకొండపల్లి లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను గురువారం ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. రోగుల వద్దకు వెళ్లి హాస్పిటల్లో సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో సమావేశంను నిర్వహించారు. వారికి వివిధ అంశాల పై పలు సూచనలు చేశారు. హస్పిటల్ కు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని, యువజన నాయకులు సోమనబోయిన సాయినవీన్, కడియాల నరేష్ లు ఆయనను కలిసి పలు సమస్యల పై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ ఈ నెల 28 న నేలకొండపల్లి లో నిర్వహించనున్న రక్తదాన శిభిరంను విజయవంతం చేయాలని కోరారు. శిభిరం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి సి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ మంగళ తదితరులు పాల్గొన్నారు.




# ఆరుతడి పంటల సాగు పై రైతులు దృష్టి సారించాలి

## వ్యవసాయ శాఖ కట్టుకాచారం క్లస్టర్ అధికారి బి. శిరీష వెల్లడి

*నేలకొండపల్లి, జూలై 23 (ప్రభాతవార్త):*

వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా ఆరుతడి పంటల సాగు పై దృష్టి సారించాలని



వ్యవసాయ శాఖ కట్టుకాసారం క్లస్టర్ అధికారి బి. శిరీష వెల్లడించారు. గురువారం కట్టుకాచారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సైదయ్య అధ్యక్షతన వర్షాభావ పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటలు అనే అంశంపై గ్రామ స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో శిరీష పాల్గొని పలు సూచనలు చేశారు. ఎల్నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో రైతులు వరి, మొక్కజొన్న, మిరప వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు దూరంగా ఉండాలని సూచించారు. వాటికి బదులుగా కందులు, పెసర్లు, మినుములు, జొన్నలు, సజ్జలు, వంటి పంటలను సాగు చేయడం ద్వారా ఎల్నినో ప్రభావాన్ని అధిగమించవచ్చని తెలిపారు. రైతులు వరి సాగు చేసి నష్టపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటలే సాగు చేయాలి

## జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య

*కూసుమంచి, జూలై 23 (ప్రభాతవార్త ) :*

తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటలే రైతులు సాగు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య సూచించారు. గురువారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని కిష్టాపురం గ్రామంలో నిర్వహించిన రైతుల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రస్తుతం మండలంలో 56శాతం లోటు వర్షపాతం ఏర్పడిందని, ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు వర్షాల ఆలస్యాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు వరి సాగుపై పూర్తిగా ఆధారపడకుండా, తక్కువ కాలవ్యవధిలో పండే తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. స్థానిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ శాఖ సూచించిన పెసర, కంది , జొన్న, ఆముదం వంటి పంటలను సాగు చేయడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా, వ్యవసాయ భూముల్లో ఫార్మ్ పాండ్లు (వ్యవసాయ నీటి కుంటలు) నిర్మించుకోవడం వల్ల వర్షపు నీటిని నిల్వ చేసుకొని అవసరమైన సమయంలో పంటలకు వినియోగించుకోవచ్చని వివరించారు. భూగర్భ జలాల పెరుగుదలకు, నీటి సంరక్షణకు, పంటల స్థిర దిగుబడులకు ఫార్మ్ పాండ్లు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలను అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సైదులు, మండల వ్యవసాయ అధికారి వాణి, వ్యవసాయ విస్తరణ అధికారి జానీ, రైతులు పాల్గొన్నారు.



# విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వ పతనం తప్పదు





## చదువులను నాశనం చేస్తున్న పాలకులు

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 23 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ విమర్శించారు. విద్యార్థుల హక్కులను కాలరాస్తూ, ప్రభుత్వ విద్యను బలహీనపరిచే విధానాలను కొనసాగిస్తే విద్యార్థుల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని, "విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వ పతనం తప్పదు" అని హెచ్చరించారు. విద్యారంగ సమస్యల సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి విజయవంతమైంది. వేలాదిమంది విద్యార్థులు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఒకానొక దశలు కలెక్టరేట్ ముక్క ద్వారా గేటును తోసుకుంటూ లోపలికి ప్రవేశించేందుకు ప్రయత్నించిన విద్యార్థులను పోలీసులు అడ్డుకున్నారు దీంతో ఏఐఎస్ఎఫ్ జండాలు పట్టుకొని పలువురు విద్యార్థులు గేట్లు ఎక్కి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వరక అజిత్ మాట్లాడుతూ... ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ అందక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు చదువులకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ రోజురోజుకూ సంక్షోభంలోకి నెట్టబడుతోందని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు, అధ్యాపకుల కొరత, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల లేమి కారణంగా నాణ్యమైన విద్య దూరమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి వెంటనే పూర్తి స్థాయి విద్యాశాఖ మంత్రిని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యా రంగానికి దిశానిర్దేశం చేసే నాయకత్వం లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా దోపిడీ చేస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శులు ఇనపల్లి పవన్ సాయి, గుండల సుజన్, మాణిక్యాల వినయ్, గుగులోత్ వంశీ, జిల్లా ఉపాధ్యక్షులు అక్కినపల్లి నాగేంద్రబాబు, కొరిమి సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి ఎద్దడి లేకుండా పటిష్ట కార్యాచరణ చేపట్టాలి : డిప్యూటీ సీఎం

కొణిజర్ల జూలై 23 ప్రభాత వార్త:

దేశ వ్యాప్తంగా నెలకొన్న ఎల్నినో కారణంగా, రాష్ట్రంలోని తీవ్ర వర్షాభావ, వాతావరణ పరిస్థితుల వల్ల ఖమ్మం జిల్లా ప్రజలు తాగునీటి ఎద్దడి ఎదుర్కోకుండా అధికార యంత్రాంగం ముందస్తు పటిష్ట కార్యాచరణ చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ దిశగా ప్రజా ప్రభుత్వం అత్యంత కీలకమైన అడుగు వేసిందని. జిల్లావాసులకు ఎలాంటి తాగు నీటి ఇబ్బందులు రాకుండా చూడాలని గత సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆయన ఆదేశాల మేరకు యంత్రాంగం వేగంగా స్పందించి చర్యలు చేపట్టింది. వేగంగా నీటి తరలింపు భద్రాచలం వద్ద ఉన్న దుమ్ముగూడెం నుంచి రాజీవ్ కాలువ ద్వారా గోదావరి వెనుక జలాలను నాగార్జునసాగర్ (ఎన్ఎస్పి) మెయిన్ బ్రాంచ్ కెనాల్ ద్వారా నేరుగా వైరా చెరువుకు తరలిస్తున్నారు. అట్టి నీటి తరలింపు ప్రక్రియను గురువారం నాడు ఎన్ఎస్పీ మెయిన్ బ్రాంచ్ కాలువకు వేగంగా వస్తున్న గోదావరి జలాలను డిప్యూటీ సీఎం స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నీటి ప్రవాహాన్ని, తరలింపు ప్రక్రియను సమీక్షి ంచిన ఆయన అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. జిల్లాలోని అన్ని ప్రధాన చెరువులను ఈ గోదావరి జలాలతో త్వరితగతిన నింపాలని ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం ఎంత ఉన్నప్పటికీ, జిల్లాలో ఏ ఒక్క గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షి ంచాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజలకు ఊరట.. ఎల్ నినో ముప్పు పొంచి ఉన్న వేళ, సాగర్ మెయిన్ బ్రాంచ్ ద్వారా గోదావరి జలాలు వైరా చెరువుకు చేరుతుండటంతో ఖమ్మం జిల్లా ప్రజలకు పెద్ద ఊరట లభించినట్లయింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, ఇరిగేషన్ సిఇ శ్రీనివాస రెడ్డి, ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాస చారి, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ అక్రమ అరెస్టు ప్రజాస్వామ్యంపై దాడి

### మధిరలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ధర్నా

మధిర జూలై 23 ప్రభాతవార్త

ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ని కేంద్ర బీజేపీ ప్రభుత్వం అక్రమంగా, అమానుషంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ మధిరలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమం మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ పర్సన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కొనధని కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కర్నాటి రామారావు, పులిబండ్ల చిట్టిబాబు, సూరంశెట్టి కిషోర్, మిర్యాల వెంకటరమణ గుప్తా, పాటిబండ్ల సత్యంబాబు, దుంప వెంకటేశ్వర రెడ్డి మున్సిపాలిటీ కౌన్సిలర్లు, మధిర మండల గ్రామ సర్పంచులు, పాల్గొన్నారు.

# గర్భిణులకు అన్ని సేవలు అందేలా చర్యలు తీసుకోవాలి

### మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం, జూలై 23 ప్రభాతవార్త:

మాతాశిశు ఆరోగ్య సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా గర్భిణీలు, బాలింతలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ వైద్య అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ అంకిత్ రామవరం మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణ, ఓపీ విభాగం, ప్రసూతి వార్డులు, లేబర్ రూమ్, శిశు వార్డు, ఔషధ నిల్వ గది, ఇతర విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, రోగులకు అందిస్తున్న చికిత్సపై వైద్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న గర్భిణీలు, బాలింతల ఆరోగ్య పరిస్థితి, వారికి నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, మందుల పంపిణీ, పోషకాహార సదుపాయాలు, ప్రసవాల సంఖ్య తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆసుపత్రిలో నిర్వ హిస్తున్న వివిధ రిజిస్టర్లు, రోగుల నమోదు వివరాలు, ప్రసవాల రికార్డులు, మందుల నిల్వలు, విధి నిర్వహణ రికార్డులను పరిశీ లించారు. వైద్యులు, సిబ్బంది హాజరు నమోదును క్షుణ్ణంగా తనిఖీ చేసి, విధుల్లో ఉన్న ప్రతి ఉద్యోగి పేరు, బాధ్యతల గురించి తెలుసుకున్నారు. ప్రతి ఉద్యోగి సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగిని ఆప్యాయంగా పలకరించి, అవసరమైన వైద్య సేవలను ఎలాంటి ఆలస్యం లేకుండా అందించాలని వైద్యులు, నర్సింగ్ సిబ్బందికి సూచించారు. గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా వైద్య సేవలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఆసుపత్రి ప్రాంగణం, వార్డులు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరిశుభ్రమైన వాతావరణం రోగుల ఆరోగ్యానికి ఎంతో అవసరమని, ఆసుపత్రి పరిశుభ్రతపై ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచేలా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, నర్సులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. ఈ పరిశీలనలో మాత శిశు ఆరోగ్య కేంద్ర వైద్యులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో జియో సైన్స్ లేబరేటరీని ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి

కొత్తగూడెం, జూలై 23 ప్రభాతవార్త



సింగరేణి సంస్థలో భూగర్భ శాస్త్ర పరిశోధనలు, ఖనిజాల విశ్లేషణను మరింత ఆధునికీకరించే లక్ష్యంతో కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలో ఏర్పాటు చేసిన అత్యాధునిక జియో సైన్స్ లేబరేటరీని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గురువారం ప్రారంభించారు. జిల్లా పర్యటనలో భాగంగా కొత్తగూడెంకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుకు జిల్లా కలెక్టర్ అంకిత్ పూల మొక్క అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి జియో సైన్స్ లేబరేటరీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రారంభోత్సవం అనంతరం లేబరేటరీలో ఏర్పాటు చేసిన అత్యాధునిక యంత్ర పరికరాలు, ఖనిజాల విశ్లేషణ, బొగ్గు నాణ్యత నిర్ధారణ, భూగర్భ శాస్త్ర పరిశోధనలకు వినియోగిస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉప ముఖ్యమంత్రి పరిశీలించారు. లేబరేటరీలో అందుబాటులో ఉన్న పరీక్షా విధానాలు, విశ్లేషణ సామర్థ్యం, పరిశోధనల ప్రాముఖ్యతపై సింగరేణి అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ జియో సైన్స్ లేబరేటరీ ద్వారా ఖనిజాల నమూనాల విశ్లేషణ, బొగ్గు నాణ్యత నిర్ధారణ, భూగర్భ శాస్త్ర పరిశోధనలు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరింత వేగవంతంగా, కచ్చితత్వంతో నిర్వహించేందుకు అవకాశం కలుగుతుందని అధికారులు తెలిపారు. దీంతో సింగరేణి సంస్థలో శాస్త్రీయ పరిశోధనలకు మరింత ప్రోత్సాహం లభించడంతో పాటు ఆధునిక గనుల నిర్వహణకు అవసరమైన సాంకేతిక సేవలు మరింత మెరుగుపడనున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రోహిత్ రాజు, సింగరేణి సంస్థ చైర్మన్ !! మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ ప్రకాశ్ జ్యోతి, ఐఏఎస్, సింగరేణి డైరెక్టర్ (పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్) గౌతమ్ పొట్రూ, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్, సింగరేణి ఉన్నతాధికారులు,

# యువతను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఎన్‌సీసీ పాత్ర కీలకం...

### 25 ఎన్‌సీసీ యూనిట్లకు రూ.9 లక్షల విలువైన శిక్షణ సామగ్రి పంపిణీ : జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 23 ప్రభాతవార్త:

యువతలో క్రమశిక్షణ, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, సేవాభావం పెంపొందించి వారిని బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ) కీలక పాత్ర పోషిస్తోందని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల ద్వారా ఎస్సాసైంటియా అడ్వాన్స్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ జిల్లాలోని 25 ఎన్‌సీసీ యూనిట్లకు రూ.9 లక్షల విలువైన శిక్షణ సామగ్రిని అందజేసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ ఎన్‌సీసీ యూనిట్లకు శిక్షణ సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్‌సీసీ విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సమయపాలన, నాయకత్వ నైపుణ్యాలు, జాతీయ సమైక్యత భావన, సేవా దృక్పథం వంటి విలువలను పెంపొందిస్తుందని అన్నారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, శారీరక దృఢత్వం, సామాజిక బాధ్యత, దేశసేవ పట్ల అంకితభావాన్ని పెంపొందించడంలో ఎన్‌సీసీ శిక్షణ విశేషంగా దోహదపడుతుందని తెలిపారు. ఎన్‌సీసీ ద్వారా తీర్చిదిద్దబడిన యువత భవిష్యత్తులో వివిధ రంగాల్లో రాణించడంతో పాటు దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర పరిస్థితులు, రక్తదాన శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛత కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎన్‌సీసీ క్యాడెట్లు ఎల్లప్పుడూ ముందుండి సేవలందించడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు . జట్టు భావన, క్రమశిక్షణ, సేవా దృక్పథం, నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడానికి ఎన్‌సీసీ అత్యుత్తమ వేదికగా నిలుస్తోందన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని 25 ఎన్‌సీసీ యూనిట్లకు 190 డమ్మీ గన్స్, 130 కంపాస్‌లు, 130 సర్వీస్ ప్రొట్రాక్టర్లు, 190 ఎన్‌సీసీ హ్యాండ్‌బుక్స్, 100 పోటీ పరీక్షల పుస్తకాలను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల శాఖ అధికారి పరంధామరెడ్డి, 11 తెలంగాణ బెటాలియన్‌కు చెందిన ఎన్‌సీసీ అధికారులు, జిల్లాలోని 25 ఎన్‌సీసీ యూనిట్ల అసోసియేట్ ఎన్‌సీసీ అధికారులు (ఏఎన్‌ఓలు), 120 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు, 7 డిగ్రీ కళాశాలలు, 18 పాఠశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఆషాడ మాసం..ప్రత్యేకతల సమాహారం..!

**ఆషాడంలో గోరింటాకు పెట్టుకోవడం..**

**సౌభాగ్యానికి.. శ్రేయస్సుకు సాంకేతకం.**

**తొలకరి జల్లులతో ప్రకృతి శోభనందించే వేళ..**

**వచ్చేదే ఆషాడ మాసం.అరచేతిలో అందం..ఆరోగ్యం..!**

**గోరింటాకు పెట్టుకోవడం ప్రతి మహిళ అపురూపంగా భావిస్తారు.**

*ఏన్కూరు,జూలై 23,ప్రభాత వార్త :*

గోరింట పూసింది..కొమ్మా లేకుండా..మురిపాల అరచేత మొగ్గ తొడిగింది..అన్నాడో సినీ కవి..ఆషాడం వచ్చిందంటే చాలు..గోరింటాకు గుర్తుకొస్తుంది.ఈ మాసం గడిచే లోపు ఒకరోజు గోరింటాకు పెట్టుకోవాలని పెద్దలు చెబుతారు.అ తివలలు అరచేతులకు పెట్టుకొని మురిసి పోతుంటారు.ఆషాడ మాసం వచ్చిందంటే చాలు..అతివలకు గోరింటాకు గుర్తుకు వస్తుంది.ఆషాడం గడిచేలోగా ఏదో ఒక రోజున గోరింటాకు పెట్టుకొని తీరాలంటూ..పెద్దలు చెబుతారు.అతి వలకు ఆరోగ్యంతో పాటు ఆధ్యాత్మికాన్ని పెంపొందించే గోరింటాకు సందడి గ్రామాలలో మొదలైంది.ఆషాడంలో గో రింటాకు పెట్టుకోవడం..సౌభాగ్యానికి. .శ్రేయస్సు కు సంకేతకంగా భావిస్తారు.గోరింటాకు మహిళల చేతులు..కాళ్లకు కొత్త అందానిస్తుంది.యువతుల చేతికి గోరింటాకు ఎంతో ఎర్రగా పండితే..అంత మంచి భర్త దొరుకుతాడని విశ్వసి స్తారు.గోరింటాకు శుభానికి చిహ్నంగా భావిస్తారు.ఆచార వ్యవహా రాలకు పెద్దపీట వేసే సాంప్రదాయాలలో ప్రతి నెల కు ఒక ప్రత్యేకత ఉంటుంది.తొలకరి జల్లులతో ప్రకృతి శోభనందించే వేళ వచ్చేదే ఆషాడ మాసం.చంద్రగమనంలో పూర్వాషాడ నక్షత్ర సమీపంలో సంచరించే సమయము బట్టి ఆషాడ మాసముగా పిలుచుకుంటాము.శుభకార్యాల కు అవకాశం లేకపోయినా..ఆధ్యాత్మికంగా ఎన్నో ప్రత్యేకతలు కలిగి ఉన్న నెల..ఆషాడ మాసం.ఈ మాసంలో దానం..స్నానం..జపం..పారాయణం విశేష ఫలితాన్ని ఇస్తాయని భావిస్తారు.ఆషాడంలో చేసే సముద్ర..నది స్నానాలు ముక్తిదాయకమని పెద్దలు చెపుతుంటారు.

**అతివల..అరచేతిలో అందాలు..**

**ఆషాడ మాసం వస్తే చాలు..**

ఆడవారి అర చేతులలో గోరింటాకు మెరిసిపోతూ ఉంటుంది.చక్కని లేత గోరింటాకు రుబ్బి..తమ అరచేతిని ఆకాశాన్ని చేసి..అందులో చందమామని..చుక్కలన్ని అందంగా పెట్టి తీర్చిదిద్దుతారు.కొం త మంది కోనులు తెచ్చి జిగి బిగి అలికిలా ముచ్చటైనా ఆకృతుల్ని వేసుకుంటారు.పెళ్లి కాని అమ్మాయిలు..తమ చేతులు ఎర్రగా పండితే..వారికి అందాల రాకుమారుడు భర్తగా వస్తాడని విశ్వసిస్తారు.ఎర్రగా పండితే చాలు తమ అర చేతులనీ అందరికీ చూపిస్తున్నప్పుడు ఆ సమయములో వారి చేతులు కంటే..సిగ్గుతో వారి బుగ్గలే ఎర్రబడతా యి.

**గోరింటాకులో అనేక ఔషధ గుణాలు..**

ఆషాడ మాసంలో గ్రీష్మరుతువు గడిచిపోతుంది.వర్షపు రుతువు ఆరంభమవుతుంది.వేసవిలో మన శరీరం వేడితో కూడుకుని ఉంటుంది.ఆషాడంలో బయట వాతావ రణము చల్లబడిపోతుంది.అలాంటి సమయంలో మన శరీరం లోని వేడి..బయట చల్లబడిన వాతావరణానికి విరుద్ధంగా తయారవుతుంది. దీంతో అనారోగ్య సమస్యలు వస్తాయి.గోరింటాకుకు శరీరంలో ఉండే వేడిని తగ్గించే శక్తి ఉంటుంది.అంతే కాకుండా గోరింటాకు రోగ నిరోధక శక్తిని పెం చుతుంది.రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది.ఆషాడంలో గోరింటాకు తప్పకుండా పెట్టుకోవాలని డాక్టర్లు కూడా చె ప్తున్నారు.నవ దంపతులకు కష్ట కాలం.ఆషాడ మాసం అంటే అందరికీ ఇష్టమైన..కొత్తగా పెళ్లయిన దంపతులకు మాత్రం ఈ మాసం వస్తుందంటే తీవ్ర అస హనం వ్యక్తం చేస్తుంటారు.వివాహం అయిన తర్వాత వచ్చే తొలి ఆషాడంలో కొత్తగా అత్తారింటికి వచ్చే కోడలు..అ త్త..ఒకచోట..ఉండ కూడదని..ఒకరికొకరు..ఎదురు పడకూడదని చెబుతుంటారు.సాగు పనులలో క్షణము తీరక లేకుండా ఉంటారు.కొత్త అల్లుడికి మర్యాదల విషయంలో లోటు వస్తుందనే ఉద్దేశంతో ఎడబాటుగా ఉంచుతారు.

**విభిన్న మార్పుల..వాతావరణం.**

ఆషాడ మాసాన్ని అనారోగ్య మాసంగా కూడా పిలుస్తారు.విపరీతమైన గాలులతో చినుకులు పడే సమయం ఇది. కాలువలలో..చెరువుల్లోకి వచ్చే చేరే నీరు మలినంగా ఉండి మనుషుల ఆరోగ్యానికి కారణం అవుతుంది.కొత్తనీరు తాగడం..వర్షంలో తడవడం..వల్ల చలి జ్వరాలు..తలకాయ నొప్పి..తదితర వ్యాధులు ప్రభలుతుంటాయి.

**ఆరోగ్య దాయకం..గోరింటాకు.**

గోరింటాకు పెట్టుకునే హక్కుగా గోరింటాకును వర్ణిస్తారు.రైతులు వ్యవసాయ పను లు చేసే సమయం ఇది.మహిళ లు నీటిలో చేతులు పెట్టి వ్యవసాయ పనులు చేస్తుంటారు.దాని వలన గోళ్ల ద్వారా వ్యాధులు సంక్రమించకుండా ఉండేందుకు గోరింటాకును రాత్రి వేళల్లో గోళ్ల కు పెట్టుకుంటారు.ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టు కోవడం ప్రతి మహిళ అపురూపంగా భావించి..ఈ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం ఆనవాయితీగా వస్తుంది.అందుకే మహిళ లు పెండ్లికి..ముందుగాని పెళ్లయిన తరువాత గాని కూడా ఆషాడ మాసంలో కచ్చితంగా గోరింటాకు పెట్టుకునే అల వాటు ఉంది.



# మానవ అక్రమ రవాణాను అరికట్టాలి

**ఆడపిల్లల పట్ల జరుగుతున్న మోసాలను నియంత్రించాలి**

**అత్యవసర పరిస్థితులలో హెల్ప్ లైన్ నెంబర్లకు ఫోన్ చేసి రక్షణ పొందాలి**

**అంగన్వాడీ టీచర్ల శిక్షణ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సోమలాల్, సిడిపిఓ ఉమ పిలుపు**

*కామేపల్లి, జూలై 23 ప్రభాతవార్త:*

ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్,మహిళా శిశు సంక్షేమ శాఖ కామేపల్లి,ఖ మ్మం ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా పై 2 రోజుల శిక్షణ ను స్థానిక తహసీ ల్దార్ కేవీ శ్రీనివాసరావు,ఎంపీడీఓ ధరవత్ సోమలాల్, సీడీపీఓ ఉమ,ప్రజ్వల జిల్లా కోఆర్డినేటర్ లు కామేపల్లి రైతు వేదిక లో గురువారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.శిక్షణ ను ఉద్దేశించి తహసీల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా,ఆడపిల్లల మోసా లపై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరం అన్నారు.ప్రతి అంగన్వాడీ టీచర్ ఈ అక్రమ రవాణాపై అవగాహన పొంది వారి స ర్వేలో ఉన్న యువతులకు, మహిళలకు,యువకులకు నిర్వహించే మీటింగ్ లలో, గ్రామ సభల్లో అందరికి వివరించాలని అ న్నారు.ఏమైనా సమస్యలు ఎదురైతే పోలీస్, చైల్డ్ లైన్, మహిళా హెల్ప్ లైన్ లను సంప్రదించాలి అని సూచించారు.ఎంపీడీఓ దారావత్ సోమలాల్ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ లు గ్రామ స్థాయిలో ఒక ఉన్నతమైన ఉద్యోగి ఎంతో మందిని ప్రభావితం చేయగలరు,సమావేశం జరిగినప్పుడు శుభ్రత పరిశుభ్రత లాంటి వాటితో పాటు అక్రమ రవాణా,స్వీయ రక్షణ అంశాలపై అవగాహన కలిగించాలి అని అన్నారు.కామేపల్లి ప్రాజెక్ట్ సీడీపీఓ ఉమ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ లు సమాజంతో మంచి సంబంధలను కలిగి ఉండే ఒక మంచి సమూహం అన్నారు.తమ పరిధిలో ఉండే సమస్యలపై పూర్తి అవగహన కలిగి ఉంటారని సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వడం ద్వారా బాధితులను రక్షించవచ్చు అని సూచించారు.సురేష్ కుమార్ ప్రజ్వల సమన్వయ కర్త మాట్లాడుతూ... మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద నేరంగా ఉందని, ప్రతి రోజు ఎం తోమంది అమ్మాయిలు మహిళలు మోస పోతున్నారని తెలిపారు.దానిపై గ్రామ స్థా యిలో ప్రజలతో మంచి సంబంధలాను కలిగి ఉన్న గ్రామ సహాయకులు అవగాహన కల్పించాలి అని అన్నారు.ముఖ్యంగా ఏదైనా సమస్య ఎదురైనపుడు 100 పోలీస్, 1930 సైబర్ ట్రాఫికింగ్, 181 మహిళా హెల్ప్ లైన్ 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్స్ ను సంప్రదించాలని అన్నారు.అక్రమ రవాణాకు సంబందించిన విష యాలను లఘు చిత్రాలు,పవరపాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు.ఈ శిక్షణ లో ప్రజ్వల అసిస్టెంట్ కోఆర్డినేటర్ భూపాల్, హరీష్,సూపర్ వైజర్ లు లక్షి ్శ్రీ, విజయ లక్షి ్శ్రీ, వరలక్షి ్శ్రీ,కామేపల్లి మండల పరిధిలోని అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.






# గాదెపాడుకు మధ్యాహ్నం ఆర్టీసీ బస్సు ప్రారంభం

## నెరవేరిన ప్రయాణికుల చిరకాల వాంఛ

*కారేపల్లి: జులై 23 ప్రభాతవార్త*

ఎన్నో నెలలుగా స్థానిక ప్రజలు బస్సు సౌకర్యం లేక పడుతున్న క్రమంలో ఇటీవల ఎన్నికల్లో సర్పంచిగా ఎన్నికైన భూక్య రంజిత్ కుమార్ జిల్లా ఆర్టీసీ అధికారులతో సంప్రదించి గాదెపాడు గ్రామానికి మధ్యాహ్న సమయంలో ఆర్టీసీ సర్వీసు ఏర్పాటు చేయడంతో ప్రయాణికుల చిరకాల వాంఛ నెరవేరింది. సింగరేణి మండలం గాదెపాడుకు ఖమ్మం నుండి



గురువారం మధ్యాహ్నం ఆర్టీసీ అదనపు బస్ ట్రిప్ ప్రారంభమైంది. దీంతో ఎట్టకేలకు ఈ ప్రాంత ప్రయాణికుల చిరకాల వాంఛ నెరవేరినట్టయింది. దీంతో ప్రయాణికుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. ఖమ్మం నుండి గాదెపాడు (వయా ఉట్కూరు ఎర్రబోడు)కు ఇప్పటివరకు ఉదయం ,రాత్రి మాత్రమే బస్సు సౌకర్యం ఉండేది. అయితే ఉదయం బస్సు కు ఖమ్మం వెళ్ళినవారు తమ పనులు ముగించుకొని రావాలంటే రాత్రి బస్సే శరణ్యం అయ్యేది. దీంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని గ్రహించిన సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, గాదెపాడు సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ ఆర్టీసీ జిల్లా ఉన్నతాధికారులకు గాదెపాడుకు బస్సును మరో ట్రిప్పు నడిపించాలని ఇటీవల ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశారు. గాదెపాడుకు చెందిన సామాజిక కార్యకర్త వేముల రామమూర్తి సైతం బస్సు కోసం తన వంతు కృషి చేశారు. అందరి విన్నపాలు, ప్రయాణికుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని ఖమ్మం డిపో మేనేజర్ గురువారం నుండి గాదెపాడుకు మధ్యాహ్నం అదనపు ట్రిప్పును ప్రారంభించారు. ఈ బస్సు మధ్యాహ్నం ఒంటిగంటకు ఖమ్మం నుండి బయలుదేరి, రెండున్నర గంటలకు గాదెపాడు చేరుకుంటుందని, తిరిగి గాదెపాడు నుండి బయలుదేరి నాలుగు గంటలకు ఖమ్మం చేరుకుంటుందని డి ఎం తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం, మధ్యాహ్నం మరో బస్సు ట్రిప్పు కోసం విశేషంగా కృషి చేశామని, ఈ ప్రాంత ప్రయాణికులు బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# ఎల్ నినో ప్రభావం పై ముందస్తు చర్యలు

**నీటి సంరక్షణ చర్యలకు ప్రాధాన్యగ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్**

*కారేపల్లి జూలై 23 ప్రభాతవార్త*

ప్రస్తుతం నెలకొన్న ఎల్ నినో ప్రభావంపై వర్షాలు కురవకపోవడంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంచాయితీలో ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని అ ప్పాయి గూడెం గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్ అన్నారు. మండల పరిధిలోని అప్పాయి గూడెం గ్రామంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ వ, భ విష్యత్తులో సంభవించే వర్షాభావ పరిస్థితులు, వాతావరణ మార్పులు వాటి ప్రభావాల నేపథ్యంలో రైతులు, గ్రామ ప్రజలు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటిలో తప్పనిసరిగా అలాగే ఇంకుడు గుంతలు, నీటి కుంటలు (ఫార్మ్ పాండ్స్), వర్షపు నీటి సంరక్షణ పనులు నిర్మించుకోవడం ద్వారా భూగర్భ జలాలను రక్షించుకోవచ్చు అన్నారు. నీటి వనరులను సంరక్షించడం, వ్యవసాయానికి అవసరమైన నీటిని అందుబాటులో ఉంచుకోవడం వంటి అంశాలపై రైతులకు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్ విద్యుత్ ఏఈ శ్రీశైలం పంచాయితీ కార్యదర్శి కృష్ణవేణి ఉప సర్పంచ్ సంధ్యారాణి వెటర్నరీ డాక్టర్, హార్టికల్చర్ శాఖ అధికారులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, వార్డ్ సభ్యులు, మేట్ అజ్మీరా సురేష్ గారు, గ్రామ పంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కూసుమంచి స్కూల్ లో 300 కొత్త అడ్మిషన్లు

**పీఎం శ్రీ కూసుమంచి ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది కొత్తగా 300 అడ్మిషన్లు**

**మొత్తం 800 చేరిన విద్యార్థుల సంఖ్య**

**కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్న ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు**

**మెరుగైన సౌకర్యాలు..**

**ఉత్తమ బోధనతో పెరిగిన అడ్మిషన్లుసత్ఫలితాలిచ్చిన బడిబాట**

*కూసుమంచి, జూలై 23(ప్రభాతవార్త ) :*

పచ్చని చెట్ల మధ్య విశాలమైన ప్రాంగణం. డిజిటల్ స్క్రీన్లు, సౌకర్యవంతమైన తరగతి గదులు. వీటితోపాటు విశాలమైన ఆటస్థలం, నోరూరించే మధ్యాహ్న భోజనం, మినరల్ వాటర్ సౌకర్యం. అన్నింటికీ మించి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం. ఇవన్నీ కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలోని సదుపాయాలు కావు. ఇవ్వన్ని కూసుమంచి ఉన్నత పాఠశాలలో సౌకర్యాలే. వీటికి ఆకర్షితులై విద్యార్థుల తల్లిదండ్రులు సర్కారు బడివైపు అడుగులు వేశారు. అందుకు నిదర్శనమే కూసుమంచి ఉన్నత పాఠశాల. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల సంఖ్య రోజురోజుకూ తగ్గిపోతూ మూతపడే స్థితికి చేరుకుంటుండగా... అందుకు భిన్నంగా పీఎం శ్రీ కూసుమంచి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేరికల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఈ ఏడాది కొత్తగా గురువారం నాటికి 300 అడ్మిషన్లు అయ్యాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈవో ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి మాట్లాడుతూ.. ఆధునిక సదుపాయాలు, మెరుగైన మౌలిక వసతులు, సాంకేతికత ఆధారిత బోధన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అందుతున్న మెరుగైన వసతులు, ఇంగ్లీష్ మీడియం బోధన, ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాల కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల జోరు కొనసాగుతో ందన్నారు. ప్రైవేట్ బడుల నుంచి టీసీలు తీసుకుని మరీ విద్యార్థులు సర్కారు బడుల బాట పడుతున్నారన్నారు. ఈ ఏడాది ప్రైవేట్ పాఠశాలల నుంచి 120 మంది వచ్చారన్నారు. పిల్లలకు కేవలం పాఠ్యాంశాలే కాదు ఆలోచనా శక్తి, సృజనాత్మకత, వ్యక్తిత్వ వికాసం పెంచే విధంగా బోధన కొనసాగుతుండటం తల్లిదండ్రులను ఆకర్షిస్తోందన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరుగుతూ బడీడు పిల్లలను పాఠశాలలో చేర్పించార న్నారు. పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలు గణనీయంగా పెరగడానికి అవిశ్రాంతంగా కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి, అలాగే తమ పిల్లలను చేర్పించి నిరంతరం సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కామేపల్లి మహాత్మా గాంధీ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన రాహుల్ గాంధీ అరెస్ట్ అమానుషం

**విద్యార్థులపై లాఠీచార్జి హేయమైన చర్య**

**బిజెపి ప్రభుత్వం అరాచకాలకు పాల్పడటం సిగ్గుచేటు**

**జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పత్తే మహమ్మద్,మాజీ ఎంపీటీసీ దొడ్డిగర్ల సుందరం**

*కామేపల్లి, జూలై 23 ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన కామేపల్లిలో మహాత్మా గాంధీ సెంటర్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధు లు, అనుబంధ సంఘాల బాధ్యులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ



అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ఢిల్లీలో బిజెపి ప్రభు త్వం పోలీసుల చేత అరెస్టు చేయించడం, విద్యార్థులపై లాఠీచార్జి చేయడం ను నిరసిస్తూ, నీట్ పేపర్ లీక్ కు నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాం డ్ చేస్తూ ఆందోళన నిర్వహించారు. బిజెపి ప్రభుత్వ అనుసరిస్తున్న వైఖరిని ఎండ గడుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ షేక్ ఫతే మహ్మద్, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హన్మంతరావు, మాజీ ఎంపీటీసీ దొడ్డిగర్ల సుందరం, కామేపల్లి, ఆర్ కే పురం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుభూక్య సీతారాములు, సూదనపు కోటయ్య, అజ్మీర చిన్ననాయక్, టేకులతండా సర్పంచ్ రెడ్డి, కామేపల్లి ఉప సర్పంచ్ అజ్మీర నాగమణి, మాజీ సర్పంచ్ లు అజ్మీర రామదాసు నాయక్, అజ్మీర అర్జున్ నాయక్, భూక్య సుమన్ నాయక్, అజ్మీ ర శివ, తంగిళ్ళపల్లి తిరుపతయ్య, కేశగాని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పౌష్టికాహారం ఎంతో అవసరం

**ఎంఈఓ బి.చలపతిరావు వెల్లడి**

*నేలకొండపల్లి జూలై 23 ప్రభాతవార్త:*

గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని నేలకొండపల్లి ఎంఈఓ బి.చలపతిరావు వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లోని సింగారెడ్డి పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లోని అంగన్వాడి కేంద్రం నందు రోటరీ క్లబ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో 202627 సంవత్సరపు జూలై నెలలో మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ ను పురస్కరించుకుని గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారంగా పండ్లు, చిక్కి, బ్రెడ్డు, పాలు అందజేశారు. గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పాఠశాల ఉపాధ్యాయినీలు పలు సూచనలు, సలహాలు చేశారు. ఎంఈఓ బి.చలపతిరావు మాట్లాడుతూ పిల్లల పెంపకం పట్ల తల్లులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమములో రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం అధ్యక్షులు హరి శ్రీనివాస్, ఖమ్మం రోటరీ ట్రస్ట్ కోశాధికారి పసుమర్తి రంగారావు, మాజీ అసిస్టెంట్ గవర్నర్ పలివెల భూషనరావు, నల్లమోతు రవీంద్రనాథ్, ఐ.రామకృష్ణ ఇన్నర్ వీల్ నుండి ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఖమ్మం జిల్లా315 నుండి పి.డి.సి బహునూతల శచీదేవి, అధ్యక్షులు దరిపల్లి స్వాతి, కార్యదర్శి బి.భవానీ, పాస్ట్ ప్రెసిడెంట్ కోకా కిరణ్మయి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గూటి శ్రీనివాసరావు, ఉపాధ్యాయినీలు ఫణికుమారి, సూర్యకుమారి, సుజాత, అంగన్వాడీ కార్యకర్త ఉమా, పిల్లల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఎక్సైజ్ సీఐ రమేష్ కు అదనపు బాధ్యతలు తొలిగింపు

*నేలకొండపల్లి జూలై 23 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి ఎక్సైజ్ సీఐ సుంకరి రమేష్ కు ఉన్న అదనపు బాధ్యతలను తొలిగించారు. ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ సీఐ గా ఉన్న రమేష్ కు నేలకొండపల్లి ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ సీఐ గా ఇంచార్జీ బాధ్యతలు అప్పగించారు. గత పది నెలలు గా నేలకొండపల్లి ఇంచార్జీ సీఐ గా విధులు నిర్వహించారు. నేలకొండపల్లి సీఐ గా రిలీవ్ అయ్యి యధాస్థానం కు వెళ్లాలని ఎక్సైజ్ కమీషనర్ ఆదేశాలు అందాయి. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న టి.లత కు ఇంచార్జీ బాధ్యతలు అప్పగించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు గురువారం ఆమె ఇంచార్జీ బాధ్యతలు స్వీకరించారు. ఈ విషయం పై ఖమ్మం ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ సోమిరెడ్డి ని వివరణ కోరగా ఇంచార్జీ గా రిలీవ్ చేయాలని కమీషనర్ నుంచి ఆదేశాలు అందాయని పేర్కొన్నారు. పది నెలలకే ఆకస్మికంగా ఇంచార్జీ బాధ్యతల నుంచి రమేష్ ను తప్పించటం చర్చంశనీయంగామారింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించేందుకు అధికారులు నిరాకరిస్తున్నారు.

# జనం కోసమే పని చేస్తా..పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ

*కూసుమంచి,జూలై 23 (ప్రభాతవార్త ) :*

తుది శ్వాస జనం కోసమే పని చేస్తానని, జనం బావుంటే సంతోషిస్తానని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. కూసుమంచి మండలంలో గురువారం ఆయన పర్యటించారు. జీళ్ళచెర్వులో బాలబోయిన సత్యం, చేగొమ్మలో కుక్క సాయమ్మ, కూసుమంచిలో కందుల కోటయ్య, బండారుపల్లి కాంతయ్య, రాజుపేట బజార్ లో మండవ రాములు, నందిరెడ్డి చిన్న కోటి రెడ్డి, ఈశ్వరమాదారంలో అమరగాని వీరస్వామి, జానిమియా, ఇరుగు వెంకన్న తదితరులు ఇటీవల మరణించారు. వారి నివాసాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతుల చిత్రప టాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న బెల్లంకొండ నాగన్న, గుండా మోహన్ రెడ్డి, తూముల నాగమ్మను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహా మేరకు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పాషా, సర్పంచ్ దాట్ల సలీం, మల్లీడు వెంకన్న, జర్పుల బాలాజీ, బారి రమేష్, ఆడెపు వెంకటేష్, నలగాటి నాగయ్య, బుర్ర శ్రీను, దామల్ల ఉపేందర్, దాసరి వెంకన్న, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# అధికార భాషా డైరెక్టర్ డాక్టర్ రామచంద్ర రమేష్ ఆర్యకు డాక్టర్ భట్టు వెంకన్న చౌహాన్ ఘన సన్మానం

*కామేపల్లి, జూలై 23 ప్రభాత వార్త:*

భారత దేశ గిరిజన చరిత్ర, బంజారా సంస్కృతి పరిరక్షణలో మరో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ ( ఏ ఐ బి ఎస్ ఎస్ ) జాతీయ అధ్యక్షులు, మాజీ మంత్రి అమర్ సింగ్ తిలావత్ మార్గదర్శకత్వం లో, ఆ సంస్థ జాతీయ కోశాధికారి డాక్టర్ భట్టు వెంకన్న చౌహాన్, ఎం.ఏ., ఎం.ఏ. (ఎల్ ), డాక్టర్ భట్టు నాగేశ్వరరావు చౌహాన్ సమర్పించిన వినతిని సానుకూలంగా పరిశీలించిన సంస్కృతి మంత్రాలయము, భారత ప్రభుత్వము అధికార భాషా డైరెక్టర్ డాక్టర్ రామచంద్ర రమేష్ ఆర్య కు సాహిత్య అకాడమీ ప్రచురించిన "బంజారా సంస్కృతి" గ్రంథంలో భాట్ (భట్టు), ఢాడి, సనార్, ఢాల్యా, నావి, డప్డియా, రంగారియా బంజారాల చరిత్ర, వంశపారంపర్య సేవలు, సాంస్కృతిక వారసత్వం సామాజిక విశిష్టతలను సమగ్రంగా పొందుపరచడం విశేష ఆదరణ పొందుతోం ది."బంజారా సంస్కృతి" గ్రంథంలోని 38, 39 పేజీలలో భాట్ (భట్టు) బంజారాలు చో గోత్ (చౌహాన్), బార గోత్ (పమార్), 27 పాడ్ భూక్య, 52 పాడ్ వడ్తీయ వంటి బంజారా వంశ సంప్రదాయాలతో చారిత్రకంగా అనుబంధం కలిగి ఉన్నట్లు స్పష్టంగా పేర్కొనబడింది. అంతే కాకుండా, నాటి నుండి నేటి వరకు బంజారా సమాజం లో కొనసాగుతున్న పరస్పర వివాహ బంధాలు, పండుగ ల నిర్వహణ, భాష, వేషధా రణ, ఆచారాలు, సంప్రదా యాలు, సామాజిక జీవన విధానం, వివాహ వ్యవస్థ వంటి అంశాలు నిరంతరా యంగా కొనసాగుతున్నా యని ఆధారాలతో వివరించడం సమాజంలో సానుకూల పరిణామాలకు సంకేతమని పలువురు సాహితీవేత్తలు, పరిశోధకు లు డాక్టర్ రామచంద్ర రమేష్ ఆర్య ను అభినం దించారు. అదేవిధంగా, బంజారా సమాజంలో వంశావళి పరిరక్షణ, జానపద కళల సంరక్షణ, సామాజిక వ్యవహారాల నిర్వహణ, చారిత్రక సంఘటనల పరిరక్షణలో భాట్ (భట్టు), ఢాడి, సనార్, ఢాల్యా, నావి, డప్డియా, రంగారియా వర్గాలు పోషించిన కీలక పాత్రను చారిత్రక, సాహిత్య ఆధారాలతో వివరించడం గమనార్హమని పేర్కొన్నారు. భావితరాలకు బంజారా చరి త్రను మౌఖిక సంప్రదాయా ల ద్వారా అందించడం, వంశవృక్షాలను భద్రపరచ డం, జానపద సాహిత్యాన్ని సంరక్షి ంచడం, సామాజిక చైతన్యాన్ని పెంపొందించ డం వంటి అంశాలలో ఈ వర్గాల సేవలు బంజారా సమాజ చరిత్రలో విశిష్ట స్థానాన్ని సంపాదించు కున్నాయని గ్రంథంలో పొందుపరచడం ద్వారా, వారి చారిత్రక సేవలకు జాతీయ స్థాయిలో లభించిన గుర్తింపు మరింత సార్థకమైందని వారు అభి ప్రాయపడ్డారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు సాహితీవేత్తలు, పరిశోధకులు, బంజారా సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ, "బంజారా సంస్కృతి" గ్రంథంలో ఈ వర్గాల చరిత్రను చేర్చడం బంజారా సమాజ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిం దని, ఇది సమాజంలో సాంస్కృతిక ఆత్మవిశ్వా సాన్ని పెంపొందించడంతో పాటు భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. అదే విధంగా, భట్టు సోదరులు డాక్టర్ భట్టు వెంకన్న చౌహాన్, డాక్టర్ భట్టు నాగేశ్వరరావు చౌహాన్లు పల్లె తండాల నుండి దేశ రాజధాని ఢిల్లీ వరకు బంజారా జాతి ఐక్యత, చారిత్రక వారసత్వ పరిరక్షణ, సామాజిక చైతన్యం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియా డారు. వారి సేవలను బంజారా సమాజం చిరకాలం గుర్తుంచుకోవాలని, అదే విధంగా గిరిజన చరిత్రను శాస్త్రీయ ఆధారాలతో సమాజానికి అందించిన డాక్టర్ రామచంద్ర రమేష్ ఆర్య సేవలు కూడా చిరస్మరణీయమని పేర్కొన్నారు. బంజారా చరిత్ర, సంస్కృతి, వారసత్వ పరిరక్షణకు అంకితమైన "బంజారా సంస్కృతి" గ్రంథం భారతీయ గిరిజన సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచే విలువైన అక్షర సంపదగా నిలుస్తుందని పలువురు గురువారం అభిప్రాయపడ్డారు

